VISALAANDHRA Phone No. 5201 ★★ Regd No. H. 205

ఉదయం

విశాలాంధ్ర

విశాలాంధ్ర
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

సంపుటి 20 సంచిక 52 | విజయవాడ 30-5-1970 శనివారం | 6 పేజీలు 12 పై.

అనంతపురం జిల్లాలో 192 పంచాయితీలకు ఏకగ్రీవ ఎన్నికలు

అనంతపురం, మే 29

అనంతపురం జిల్లాలోని 735 పంచాయతీలకు 192 పంచాయతీల్లో ఏకగ్రీవఎన్నికలు జరిగాయని అధికారవర్గాలు తెలిపాయి.

ఇక ఇప్పుడు 519 పంచాయతీలకు జూన్‌లో ఎన్నికలుజరుగుతాయి.

సింహళ ప్రధానిగా శ్రీమతి సిరిమావో ప్రమాణ స్వీకారం

శనివారం మంత్రివర్గ సభ్యుల పేర్లు ప్రకటన : జూన్ 7 న పార్లమెంటు సమావేశం

కొలంబో, మే 29

మొన్న జరిగిన సింహళ సార్వత్రిక ఎన్నికలలో అఖండ విజయం సాధించిన శ్రీ లంక ఫ్రీడం పార్టీ నాయకురాలు శ్రీమతి సిరిమావో బండారు నాయకే ఈరోజు దేశప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.

53 ఏండ్ల శ్రీమతి సిరిమావో ఈ ఉత్తర ఖండిని అధిష్ఠించడం ఇది రెండవ పర్యాయం. 1960 - 65 మధ్య అపి సింహళ ప్రధానిగ పని చేశారు.

151 స్థానాలున్న సింహళ పార్లమెంటులో సిరిమావో నాయకత్వాన గల వామపక్ష ఐక్య సంఘం నకు 115 సీట్లు లభించాయి. శ్రీ లంక ఫ్రీడం పార్టీ, ట్రాట్స్కీ సమ సమాజపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు ఈ సంఘంలో భాగస్వాములు.

శనివారం తన మంత్రివర్గ సభ్యులపేర్లు ప్రకటిస్తారని శ్రీమతి సిరిమావో చెప్పారు. వచ్చే వారం జూన్ 7 వ తేదీన పార్లమెంటు సమావేశం ప్రారంభమవుతుంది.

రాజధానిలో ఉత్సవాలు

సార్వత్రిక ఎన్నికల్లో వామపక్ష ఐక్య సంఘం సాధించిన విజయాన్ని పురస్కరించుకొని నేడు సింహళం రాజధాని కొలంబోలో విజయోత్సవాలు జరిగాయి. ఎర్ర, నీలపురంగు జండాలను ధరించి అనేక మంది వజ్రాలు పాడుతూ వీధులలో ఊరేగింపు జరిపారు.

ఎన్నికల సందర్భంగా ప్రచారంపై విడుదలైన విశేషాలను యూనైటెడ్ ఇండియా సంగ్రహించింది.

ఇప్పుడు, రైతులు, యువత వామపక్షాలపై ప్రజలు ఊరేగింపు జరిపారు. వామపక్ష ఐక్య సంఘపు జండాలను పట్టుకొని గ్రామీణ ప్రాంతాలనుండి వేలాదిమంది పట్టణాని చేరుకున్నారు.

ఎన్నికలలో వామపక్ష ఐక్యసంఘపు విజయాన్ని చూసి తమిళ మైనారిటీ ఎక్కువ సంతోషంతో ఉన్నారు. ఎన్నికలలో దాదాపు 10 లక్షల మంది తమిళ వయస్కులు వామపక్ష పార్టీలకు గట్టి మద్దతు ఇచ్చారు.

18 సంవత్సరాలు దాటినవారు సింహళం ఓటింగులో పాల్గొనేందుకు అవకాశం వున్నది.

జీవిత విశేషాలు

గుండ్రటి ముఖం, ఒకింత పొట్టి రాయి రాలు అయిన శ్రీమతి సిరిమావో వయస్సు 53 సంవత్సరాలు. సంపన్న కుటుంబంలో పుట్టిన సిరిమావో రోమన్ కాథలిక్ కాన్వెంటులో విద్యాభ్యాసం చేశారు.

అక్స్‌ఫర్డు యూనివర్శిటీలో చదువుకు కాని నేడు మంత్రిపదవులోకొచ్చిన తండ్రి మరణించడం వలన

(మిగతా 2 వ పేజీలో)

ఎన్నికలఫలితాలపై మాస్కోవర్గాలహర్షం

మాస్కో, మే 29

సింహళం సార్వత్రిక ఎన్నికలపై సోవియట్ పత్రికలు హర్షం వెలిబుస్తూ, ప్రజాతంత్ర, ప్రగతిశీలశక్తులకు యిది ఖచ్చితమైన విజయమని పేర్కొన్నారు.

ప్రావ్దా పూర్తిగా సింహళం ఎన్నికలకు ప్రాధాన్యతను యిచ్చి వ్రాసింది ఇతర వార్తా పత్రికలు కూడ ఈ వార్తలను బాగా ప్రచురించాయి.

ఆసియన్లకు వ్యతిరేకంగా ఆసియన్లను పురికొల్పే సామ్రాజ్య వాద విధానాన్ని ఆసియా దేశాల ప్రజలు వ్యతిరేకించినట్లు ఎన్నికల ఫలితాలు విరూపించాయి. ప్రగతిశీల ప్రభుత్వాలకు అనుకూలంగాను, సామ్రాజ్యవాదులకు, ఇతర ప్రతిస్పర్ధి ప్రయోజనాల దృష్టి ప్రగతిశీల సామాజిక పరివర్తన విధానాన్ని బలపరుస్తూ ఆసియా ప్రజలు ముందుకు వచ్చారు అని ప్రావ్దా పేర్కొన్నది. ప్రావ్దా ప్రచురించిన ఈ వార్తను న్యూఢిల్లీలోని ఆ పత్రికా విలేకరి మారెన్ నికోవ్ ఎంపించారు.

యునైటెడ్ నేషనల్ పార్టీ ఎన్నికలలో ఓడిపోయేందుకు దారితీసిన కారణాలను ప్రావ్దా వివరించింది. సింహళం దూస్వాముల ప్రయోజనాలకు విదేశ పెట్టుబడులకు విదేశాంగ విధానంలో సామ్రాజ్యవాదానికి అనుకూలమైన విధానాన్ని ప్రజల దృష్టిలో యునైటెడ్ నేషనల్‌పార్టీ ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసింది.

సంకీర్ణ స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా వామపక్ష ఐక్యసంఘపు పూర్తి మెజారిటీ వచ్చినందుకు ప్రావ్దా సంతృప్తిని వెలిబుచ్చింది. వామపక్షపార్టీలు బలపడేందుకు శ్రీమతి బండారు నాయకే తిరిగి అధికారంలోకి వచ్చినందుకు కూడా ప్రావ్దా సంతృప్తిని ప్రకటించింది

కంట్రాక్టర్ కృష్ణాజీరావు అరెస్టు

హైదరాబాద్, మే 29

రాష్ట్రంలో జరిగిన ఎరువుల కుంభకోణంలో ప్రధాన పాత్ర గలిగిన కడప, అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల మార్కెట్ కోపరేటివ్ సొసైటీల కాంట్రాక్టర్ శ్రీ యు. కృష్ణాజీరావు (దాసు) ను నిన్న అరెస్టు చేశారు.

శ్రీ కృష్ణాజీరావును నిన్న కడపలో రాష్ట్ర ప్రభుత్వ సి. ఐ. డి. శాఖ అధికారి అరెస్టు చేసినట్లు అధికారపూర్వకంగా నెల్లూరు తెలియచేశారు. మార్కెట్ సొసైటీలను మోసం చేయడంలో కూడా శ్రీకృష్ణాజీరావుకు పాత్ర వున్నదని పోలీసులు తెలియజేశారు.

కొంతకాలం నుండి అరెస్టు కాకుండా తప్పించుకుంటున్న శ్రీ కృష్ణాజీరావును క్రిమినల్ పీనల్‌కోడ్ 401 సెక్షన్‌క్రింద అరెస్టు చేశారు.

కడప మేజిస్ట్రేట్ మెజిస్ట్రేట్ కోర్టుముందు శ్రీ కృష్ణాజీరావును హాజరు పరచగా జూన్ 2 వరకు కస్టడీలో వుంచవలసిందిగా మెజిస్ట్రేట్ ఉత్తర్వు జారీచేశారు.

అయితే తమవారి లక్షరూపాయల సెక్యూరిటీపైన శ్రీ కృష్ణాజీరావును వదులుతారని తెలుస్తోంది.

వ్యవసాయశాఖ డైరెక్టరు నియామకం

శ్రీ రామచంద్రారెడ్డి నియమితుడు

హైదరాబాదు మే 29

వ్యవసాయశాఖ డైరెక్టరుగా నాన్ టెక్నికల్ వ్యక్తిని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించుకున్నదని తెలంగాణా యునైటెడ్ ప్రెస్ నామకుడు శ్రీ నూకల రామచంద్రారెడ్డి నేడిక్కడ ఒక ఎత్తిరా గోష్ఠిలో విడమర్చి చెప్పారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరుగా నియమితులైన శ్రీ సుబ్రహ్మణ్యంపట్ల తనకు వ్యక్తిగతంగా ఆత్మన్యూనతమైన గౌరవమున్నదని అయన చెప్పారు

ప్రభుత్వ తీర్మానం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ అసిస్టెంట్ల అసోసియేషన్ వ్యతిరేకించిన విషయం వారికులకు విదితమే. పునర్విచారణ జరగాలని కూడ ఆ అసోసియేషన్ డిమాండ్ చేసింది. దీనిపై డిపార్టుమెంటులోని సీనియర్ టెక్నికల్ వ్యక్తిని డైరెక్టరుగా ప్రమోట్ చేయాలని కోరింది

టెక్నికల్ డిపార్టుమెంటులోని నాన్ టెక్నికల్ వ్యక్తులను నియమించ కూడదని పలువురు సంస్కరణవాద కమిటీ చారకాలం క్రింద సిఫార్సుచేసిన విషయాన్ని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

భారత్‌కు ఆర్థిక సహాయ సంస్థ సహాయం

పారిస్, మే 29

నిన్న ఇక్కడ జరిగిన 12 దేశాల భారత సహాయక సంస్థ సమావేశంలో, భారత దేశానికి 1970 సంవత్సరంకన్నా ఈ యేడు ఆర్థిక సాయం లభించే సూచనలు వ్యక్తమయ్యాయని భారత్ ఆర్థికశాఖ కార్యదర్శి డాక్టర్ ఐ. జి. పటేల్ ఎడిఎఫ్ ప విలేకరితో చెప్పారు

శ్రీ పటేల్ భారత్ తరపున ఆ సమావేశంలో పాల్గొన్నారు.

ఆర్థిక సహాయ సంస్థ గత సంవత్సరం 110 కోట్ల డాలర్లు సహాయం చేస్తామని వాగ్దానంచేసి కడకు 82 కోట్ల డాలర్లు మాత్రమే చెల్లించినదని ఈ సంవత్సరం అలా కాక వాగ్దానంచేసిన మేరకు ఆర్థిక సహాయం అందజేస్తుం దన్న ఆశాభావాన్ని శ్రీ పటేల్ వ్యక్తం చేశారు.

భారత్ హర్షం

భారత్‌కు విదేశీ సాయం అవశ్యకత గురించి ఆర్థిక సహాయసంస్థ పేనిన అందజేయడం భారత్ అధికార వర్గాలు, వ్యాపార వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

1970-71 సంవత్సరంలో భారత్‌కు 1.1 బిలియన్ డాలర్లు అవసరముందని ఆర్థిక సహాయ సంస్థ అంచనా కట్టింది.

ప్రభుత్వం, పారిశ్రామికుల మధ్య సంబంధాలు

దేశ ఆర్థిక విధానాల రూపొందించడంతో పారిశ్రామికులు ప్రభుత్వం దృక్పథాల మధ్య మరింత సన్నిహితత్వం ఏర్పడాలని భారత్ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ డి. సి. కొఠారి నేడిక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ మధ్య జపాన్‌లో జరిగిన ఆసియా దేశాల మూడవ పారిశ్రామిక, వాణిజ్య సమావేశంలో భారత ప్రతినిధిగా శ్రీ కొఠారి పాల్గొన్నారు.

జపాన్ ప్రభుత్వం-జపాన్ పారిశ్రామికుల దృక్పథాలలోవున్న భావసామ్యత కారణంగానే జపాన్ ఆర్థికంగా బాగా పురోగమించిందని అయన ప్రతినిధి సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

భారతదేశం వ్యాపార రంగంలో పెట్టుబడులు పెట్టడానికి జపాన్ సిద్ధంగా వుందనీ, అయితే కొన్ని రాజకీయ పరిస్థితులు, మన్నుల విధానం తాలూకు సమస్యలు ప్రతిబంధకాలుగా ఉంటున్నవని అయన తెలియచేశారు.

అన్ని పరిస్థితులు అనుకూలంగా ఉన్న కారణాన జపాన్ తన పెట్టుబడులను ఇండోనేషియాలో వినియోగిస్తున్నదని కూడా శ్రీ కొఠారి పేర్కొన్నారు.

ఐరాసవర్గాల విస్మయం

న్యూయార్క్, మే 29

సింహళ ఎన్నికలలో సిరిమావో నాయకత్వాన శ్రీలంక ఫ్రీడంపార్టీ సాధించిన అఖండ విజయం ఐ రా స వర్గాలను పూర్తి ఆశ్చర్యం కల్గించినదని ఏ. టి ఐ విలేకరి శ్రీ సి. కుమార్ వ్రాశారు.

అధికార యునైటెడ్ నేషనల్‌పార్టీ అధికారంలో ఆరేడు దేశాలను ఐరాసవర్గాలను కొలంబో నుంచి అందుకున్న వార్తలు తెలుపుతున్నాయి

శ్రీకాకుళంజిల్లాలో భూస్వామి హత్య

నక్సలైట్లపనే

హైదరాబాద్ మే 29

శ్రీకాకుళంజిల్లా అల్లూరు గ్రామంలో నిన్న నక్సలైట్లుదాడి జరిపి అగ్రహారం భూస్వామిని అతని కొడుకును హత్యచేశారు. భూస్వామి కొడుకు ఆ గ్రామ సర్పంచ్ భూస్వామి దున్నాడ జగన్నాయకుడు సర్పంచ్ రామారావుకు తమ యింటిముందు నిద్రపోతుండగా 10 మంది నక్సలైట్లు దాడి జరిపి ఈ హత్య చేసినట్లు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెలియచేస్తున్నది.

వారిద్దరిని హత్యచేసిన తరువాత నక్సలైట్లు ఇంటిలో ప్రవేశించి, బంగారు నగలు, నగదు వస్త్రాలు, కొన్ని దస్తావేజులు తీసుకొనిపోయారు

తరువాత నక్సలైట్లు గ్రామ మునసబు శ్రీ డి. సోమనాథం ఇంటిపై దాడిచేసి బంగారునగలు నగదు, వస్త్రాలు తీసుకుని పోయారు.

తాము స్వాధీనం చేసికొన్న వస్త్రాలను తీసుకొని పోతుండగా వచ్చిన ప్రజలను చెదరగొట్టేందుకు నక్సలైట్లు బాంబులను ప్రేల్చారు.

పోలీసులు శోధన చేపట్టి, నక్సలైట్ల కొరకు తీవ్రంగా గాలిస్తున్నట్లు పోలీసు కార్యాలయానికి అందిన సమాచారం తెలియచేస్తున్నది.

బ్రిటన్ పార్లమెంటు రద్దు

న్యూఢిల్లి మే 29

జూన్ 18 వ తేదీన ఎన్నికలకు సన్నాహంగా బ్రిటన్ పార్లమెంటును నేడు రద్దు చేశారు.

రెండు మూడు రోజుల క్రితం జరిగిన సమూహ ఎన్నికలలో లేబర్‌పార్టికి కన్సర్వేటివ్‌పై కొద్ది మెజారిటీ వున్నట్లుతేలిందని బి. బి. సి తెలియచేసింది

భారత్ - బర్మా సరిహద్దు కమిషన్ చర్చలు పూర్తి

రంగూన్, మే 29

భారత, బర్మా దేశాల సరిహద్దు గుర్తింపు సంబంధించిన నాల్గు రోజుల చర్చలు ఉభయ దేశాల జాయింట్ కమిషన్ నేడు పూర్తి చేసింది

1970 71లో ఉభయ దేశాల మధ్య గల 375 మైళ్ళ సరిహద్దులో 225 మైళ్ళ మేరకు సరిహద్దు గుర్తు పాతుతారు

కమిషన్ వచ్చే సమావేశం 1971 మేలో భారతదేశంలో జరుగుతుంది

[illegible] ప్రతినిధివర్గ సహకార [illegible] బర్మా ప్రభుత్వం కృతజ్ఞత తెలిపింది.

విద్యుచ్ఛక్తి మీటర్ అద్దెలు హెచ్చింపు

విజయవాడ మే 29

ఏప్రిల్ 1 వ తేదీ నుంచి విద్యుచ్ఛక్తి మీటర్ అద్దెలు 100 శాతం నుంచి 300 శాతం వరకు పెంచినట్లు డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్ చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

సింగిల్ ఫేజ్ మీటరు అద్దె ఇంతవరకు నెలకు 0.50 పైసలు కాగా 1వ తేదీ నుంచి 1 రూపాయి చొప్పున వసూలు చేస్తారు.

పోలిఫేజ్‌కు ఇప్పటివరకు రు 1½ అద్దె కాగా యికమీదట రు 4½ వసూలు చేస్తారు

సి. యస్ మీటర్‌తో సహా ఇతర రకాల మీటర్లకు అద్దె నెలకు రూపాయల నుంచి 12 రూపాయలకు పెంచుతుంది.

నెల లేక నెలలోపు, అవసరంగా బిల్లు తెల్పించినందుకు వేసే 1 శాతం అదనపుపన్ను కనీసం 50 పైసలకు తక్కువ గాకుండా వుంటుంది 1970 ఏప్రిల్ మాసం బిల్లులకు ఈ పద్ధతి వర్తించుతుంది.

భూమికోసం దేశవ్యాపిత ఉద్యమం

జస్. ఎ. అహ్మద్ వివరణ

కలకత్తా, మే 28

జూలై 1 నుండి భారత కమ్యూనిస్టు పార్టి భారత వ్యవసాయ కార్మిక సంఘం, ఆల్ ఇండియా మహాసభల సంయుక్త ఆధ్వర్యాన దేశవ్యాపితంగా భూమికోసం, భూపంపిణీ కోసం ఉద్యమం జరుగుతుందని అఖిలభారత రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ జెడ్ ఏ అహ్మద్ నిన్న ఇక్కడ తెలిపారు. ఇందుకుగాను సంయుక్త కార్యాచరణ సంఘం ఏర్పడిందని ఆయన తెలిపారు

కమిటీలో శ్రీయుతులు దండ్ర రామారెడ్డి, భారతేశ్వర రావు, భారతిసేన్ (రైతుసంఘ అధ్యక్షులు) ముజీద్, సుబ్రమణ్యం (వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు) డాక్టర్ అహమ్మద్‌లు వుంటారని ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ?

న్యూఢిల్లీ, మే 29

మారిషస్ పర్యటన ముగిసేవరకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన మంత్రివర్గంలో మార్పులు చేయకపోవచ్చని తెలుస్తున్నది.

ప్రధాని మారిషస్ పర్యటనకు జూన్ రెండున బయలుదేరుతున్నారు. 8 వ తేదీన ఢిల్లీవస్తారు.

మంత్రి వర్గంలో మార్పులు విస్తరణ ఏ ఐ సి సి. సమావేశం ముందుగానే తర్వాతగానే జరగవచ్చు.

నెల్లూరు దగ్గర రైలు ప్రమాదం

ఇరువురు మృతి; ముగ్గురికి గాయాలు

హైదరాబాద్, మే 29

ఈ రోజు మధ్యాహ్నం 1.41 గంటలకు నెల్లూరు దగ్గర కలమంచి స్టేషన్ వద్ద విజయవాడ-మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ నాడగు లోగేజి బోగీలు పట్టాలపై ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు మరో ముగ్గురికి స్వల్పమైన గాయాలు తగిలాయి. మద్రాసు దక్షిణ రైల్వేకు చెందిన రైల్ ఫిట్టర్ శ్రీ రామారావు మరణించిన వారిలో ఒకరు. తన మంచికి చెందిన పాలవర్తకుడు శ్రీ ముంజి రమణయ్య ఈ ప్రమాదంలో మరణించారని రైల్వే అధికారులు ప్రకటించారు.

రెండవ నెల్లూరు వైద్య నిపుణులు వచ్చి గాయపడ్డవారికి వైద్యసహాయం చేశారు.

సంపద కేంద్రీకరణ నిరోధించాలి

—ఖాడిల్కర్ స్పష్టీకరణ

మద్రాసు, మే 28

ప్రజాస్వామ్య సుస్థిరతకు, సామాజిక సంఘర్షణ నివారణకు సంపద కొందరి చేతుల్లో కేంద్రీకరించబడటాన్ని నిరోధించాలని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ నేడిక్కడ అన్నారు.

హిందుస్తాన్ వాణిజ్య మండలి ఏర్పాటు చేసిన వరలో పారిశ్రామిక వేత్తల సద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో దారిద్ర్యం గణనీయంగా వుందన్నారు.

పేదవాడు, ధనవంతుల మధ్య అంతరం తగ్గని పక్షంలో ప్రజాస్వామ్యం మనగలదన్నారు.

ప్రజాస్వామ్యాన్ని నశ్వరమైనదిగా యిప్పటికే వాదాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని సోషలిజం వైపు నడిపించడానికి తమ పరిపూర్తి పద్ధతులన్నవ్వవలసిందని వ్యాపారస్తులకు పారిశ్రామిక వేత్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

దేశ రాజకీయ సుస్థిరత గురించి దేశంలోనే గాక విదేశాలలో గూడ పెక్కు సందేహాలు కల్గాయని, కాని పార్లమెంట్ బడ్జెటు సమావేశం ఆ సందేహాలను పటాపంచలు చేసిందన్నారు.

ప్రైవేట్ రంగంలో పెట్టుబడి కార్పొరేషన్

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రాతిపదికపై పెట్టుబడి కార్పొరేషన్ ప్రైవేటు రంగంలో నెలకొల్పుటకు కేంద్రం ఆలోచిస్తుందని ఆయనచెప్పారు.

గ్రామీణ ప్రాంతాలలో బీమాసంస్థ, యూనిట్ ట్రస్టులు మరింత ఎక్కువ పనిచేయుటకు ప్రభుత్వం దర్యాప్తు తీసుకుంటుందన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో యూనిట్ ట్రస్ట్ విభాగం పొదుపు పోసంతవరకు ప్రైవేట్ రంగంలో ఆ విభాగాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం లేదన్నారు.

వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధిలో సమానత్వం ప్రస్తుతం కన్పిస్తున్న దని దేశ ఆర్థిక ప్రగతికి అది దోహదకారి కాగలదని ఆయన చెప్పారు.

తమిళనాడు రాక

మద్రాసు, మే 28

కేంద్ర ఆర్థిక, సరఫరా శాఖ మంత్రి శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్ తమిళనాడులో పర్యటించేందుకు నేడిక్కడికి వచ్చారు.

ఆయన కోయంబత్తూర్, ఉదకమండలం, కొడైకెనాల్, మదురైలను దర్శిస్తారు.

మితవాద శక్తులు సృష్టిస్తున్న సమస్యలు

హైదరాబాద్, మే 28

దేశంలో మితవాద శక్తులు సృష్టిస్తున్న సమస్యలను మద్రాసులో జూలై 3 నుండి జరిగే కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సదస్సు చర్చిస్తుంది.

పార్టీ కమితాభివృద్ధిశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి నేడీ విషయాన్ని ఇక్కడ చెప్పారు.

మద్రాసులో జరిగే కాంగ్రెసు సోషలిస్టు ఫోరం సదస్సు మూడు రోజులపాటు జరుగుతుందన్నారు.

దేశం నలుమూలల నుండి దాదాపు వేయిమంది ప్రతినిధులు హాజరవుతారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, మంత్రులు హాజరవుతారు.

ఎజెండాను గూర్చి గాంధీభవన్‌లో స్థానిక నాయకులతో శ్రీ రెడ్డి చర్చించారు.

ఆంధ్ర ప్రదేశ్ నుండి వందమంది ప్రతినిధులు హాజరవగలరని ఆయన అన్నారు.

మెకాంగ్ డెల్టాలో అమాయకుల హత్య

అమెరికా అధికారులపై ఆరోపణ

వాషింగటన్, మే 29

దక్షిణ వియత్నాంలో మెకాంగ్ డెల్టా ప్రాంతంలో గత జూన్ మాసంలో అనేక మంది అమాయక పౌరుల్ని అకారణంగా హత్య చేశారని ఇద్దరు అమెరికా సైనికాధికారులపై నిన్న ఆరోపణ చేయబడింది.

కెప్టెన్ విన్సెంట్ హార్ట్‌మన్, రాబర్ట్ లీలపై ఈ ఆరోపణ చేసినట్లు రక్షణశాఖ ప్రకటించింది. పౌర నివాస గృహాలమీద కాల్పులు జరపవలసిందిగా ఈ ఇద్దరు అధికారు తమ సైనికులకు ఆదేశాలు యిచ్చి 1969 జూన్ 15న ఈ హత్యాకాండకు పాల్పడ్డారు.

ఈయిద్దరు అధికారులు నైర్తఇన్‌ఫాంట్రీ డివిజన్‌లో పనిచేస్తున్నారు.

ఈ యిద్దరు అధికారులను కోర్టు మార్షల్ చేసే విషయం పరిశీలనలోవుంది.

సెంటో కూటమి పట్ల పాక్ వైముఖ్యం

న్యూఢిల్లీ, మే 28

సెంటోలోచేరిమి నట్ల పాకిస్తాన్‌కు ఆసక్తి లేదనీ పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది. ఇటీవల ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ కూడా ఇటువంటి ప్రకటన చేశారు.

త్వరలో ఉక్కు కర్మాగారాల ఉద్యోగుల విదేశీ పర్యటన

న్యూఢిల్లీ, మే 28

దుర్గాపూర్, బిలాయ్ ఉక్కు కర్మాగారాలకు చెందిన 20 మంది ఉద్యోగులు త్వరలో సోవియట్ యూనియన్, పశ్చిమ జర్మనీ, జపాన్ దేశాలలో పర్యటించుతారు.

ఆయా దేశాలలోని ఉక్కు కర్మాగారాల పనితీరును వీరు పరిశీలించుతారు.

కర్మాగారాల క్రమశిక్షణను గురించి, మేనేజిమెంటులో ఉన్న అభిప్రాయభేదాలను పరిష్కరించుకుంటున్న పద్ధతులను గురించి సరైన సమాచారాన్ని తెలుసుకోవడానికిగాను ఈ రెండు ప్రతినిధి వర్గాలను ఎంపికలో గల ప్రధాన ఉద్దేశమని ఉక్కుశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ఇప్పుడు జరపబోయే ప్రయోగం వలన భారత ఉక్కు కర్మాగారాలలో కార్మికులు, మేనేజిమెంటు మధ్య సంబంధాలు మెరుగవుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

భివాండిలో పూర్తి ప్రశాంతత

బొంబాయి, మే 28

భివాండి, జలగాంలలోనూ, కోల్హాపూర్ జిల్లాలోని కొన్ని ప్రాంతాలలోనూ, పరిస్థితి పూర్తి ప్రశాంతంగా వున్నదని అధికారవర్గాలు తెలిపాయి.

పై ప్రాంతాలలో ఈ మహాసంబరంలో మతకల్లోలాలు చెలరేగి 160 మంది బలి అయిన విషయం పాఠకులకు విదితమే.

భివాండిలో రాత్రియంతా పురుషుల సమయం వరకు అమలులో వుంటున్న కర్ఫ్యూ రేపటితో సడలింపబడుతుంది. అయితే తిరిగి కర్ఫ్యూను పొడిగిస్తారా లేదా అనే విషయం నేటి రాత్రి ప్రొద్దుపోయేవరకు తెలియరాలేదు.

థాణా కాలూపారలో ఒకానొక గ్రామంలో గత రాత్రి ఒక పడవపై కొన్నిటికి కొంత మంది దుండగులు నిప్పంటించగా రాష్ట్ర రిజర్వు పోలీసులు ఒక రెండు కాల్పులు జరిపారని మహారాష్ట్ర పోలీసు కేంద్ర కార్యాలయం తెలియజేసింది.

ఈ కాల్పులలో ఎవరూ గాయపడలేదు పడవలు కొన్నవి దగ్ధమైనవి. 3 పేర నష్టం వాటిల్లింది.

థాణా సమీపంలోని బెలాపూరు రోడ్డుపై గత రాత్రి జరిగిన మరొక పడవలకు సామాగ్రిని తగులబెట్టారు.

ఇటీవల జరిగిన కల్లోలాలతో ఈ పడవలకు సంబంధంలేదని పోలీసులు తెలియజేశారు.

గందరగోళపరచే కరుణానిధి ప్రకటన

: కళ్యాణసుందరం విమర్శ

మద్రాసు, మే 28

తమిళనాడులో కమ్యూనిస్టుపార్టీ ప్రారంభించదలచిన జనజనభూమి అక్రమణ ఉద్యమం కేరళలో మార్క్సిస్టు వుద్యమంలా వున్నదని ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన తీవ్రమైన ప్రకటనను గందరగోళపరచాలనే దురుద్దేశంతో కూడినదని రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. కల్యాణసుందరం నేడిక్కడ విమర్శించారు.

కమ్యూనిస్టుపార్టీ తలపెట్టిన ఉద్యమంపై శ్రీ కరుణానిధి చేసిన ఆరోపణలను ఖండిస్తూ శ్రీ కల్యాణసుందరం నేడీ ప్రకటన చేశారు.

కేరళ భూసంస్కరణల చట్టంక్రింద జనవరిలో పేదలకు భూమి రాలేదుండగా డిసెంబరులో మార్క్సిస్టులు అందోళన జరిపారని, కాని తమిళనాడులో జనజన భూమిని పేదలకు యివ్వాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిస్టుపార్టీ ఉద్యమం ప్రారంభించ నున్నదన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వం,ప్రస్తుత డి.యం.కె. ప్రభుత్వం చేసిన భూసంస్కరణల చట్టం పరిధిని అతిక్రమించి భూమిని ఆక్రమిస్తున్న భూస్వాముల భూమిని మాత్రమే కమ్యూనిస్టు పార్టీ ఆక్రమిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

అందుకుఉదాహరణనిస్తూ తమిళనాడులో టి. ఎ. ఎస్. పడిసలై మంగళం ఎస్టేట్లలోను, దేశ స్థాయిలో బిహార్ పరమ్, కాశీపూర్ ఎస్టేట్లలోను కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం ప్రారంభించగలదని ఆయన చెప్పారు.

కేరళలో శ్రీ అచ్యుతమీనన్ ప్రభుత్వం అమలుపరుస్తున్న భూ సంస్కరణల చట్ట ప్రకారం ఏ ఒక్క కుటుంబానికి గూడ 20 ఎకరాలకు మించి వుండదని ఆయనఅన్నారు. అంతేగాక 20 ఎకరాలు భూమికి యజమానులయ్యారన్నారు.

డి యం. కె. కి వ్యతిరేకంగా తమిళనాడు కమ్యూనిస్టుపార్టీ యాత్రను ప్రారంభించిందని శ్రీ కరుణానిధి చేసిన ఆరోపణ నుగూర్చి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం అఖిల భారతస్థాయిలో జరగనున్న విషయాన్ని గుర్తుచేశారు.

కమ్యూనిస్టుపార్టీ, పార్టీ కార్యకర్తలు ఎలాటి బెదిరింపులకులొంగిపోని తమ లక్ష్యసాధన కొరకుఆయుధిక దీక్షతో పోరాడగలరని ఆయన స్పష్టంచేశారు.

అనంతపూర్‌లో భూసార పరిశోధనా కేంద్రం

అనంతపూర్, మే 28

అనంతపూర్ జిల్లా రైతుల అవసరాలను తీర్చేందుకు, ఇక్కడ భూసార పరిశోధనా కేంద్రం నెలకొల్పారు.

మట్టి మచ్చులను పరీక్షచేసి వాటి అమ్లతత్వం, అల్కలైన్ లక్షణం, ఉప్పుపాలు, ఇంకా దానిలో మెక్కలకు కావలసిన పత్రకణి ఎంత వుందో, రసాయన శాస్త్రవేత్తలు తెలుపుతారు.

మంచి ఎరువును పొదుపుగా వుపయోగించేందుకు, చౌకు భూములకు విడుగుడువర్యలు తీసుకొనేందుకు రైతులకు సలహాలీయ బడతాయి. నీటి పారుదలకు నూతనం, కాల్వలు, టాంకులలో నీటి కాంపిల్సు పరీక్షించి వాటి వుపయోగం గురించిగూడా రైతులకు తెలుపుతారు.

డిప్యూటీ మంత్రుల అసంతృప్తి

మంత్రుల సమావేశానికి వారిని పిలవలేదట

న్యూఢిల్లీ, మే 28

అధికార కాంగ్రెస్ కేంద్ర రాష్ట్రమంత్రుల 3 రోజుల సమావేశానికి తమను ఆహ్వానించ నందుకు కొంతమంది డిప్యూటీ మంత్రులు చిన్న బుచ్చుకున్నారు.

ఈ ఆహ్వానాలను, ఎ.ఐ.సి.సి. క్యాబినెట్ స్టేట్ మంత్రులకు మాత్రమే పంపింది

అయితే పార్టీ డిప్యూటీ చీఫ్ విప్‌లు కూడా ఆహ్వానింపబడినప్పుడు, డిప్యూటీ మంత్రులను పదవి నీయడానికి కారణంలేదని అధికవర్గాల సమాచారం.

ముఖ్యంగా యీ విషయంలో మదనపడుతున్నవారిలో పారిశ్రామికాభివృద్ధి శాఖలోని దామోదరాన్ సింగ్ ఒకరు.

బీడీ కార్మికుల కోర్కెలు పరిష్కరించాలి

శ్రీ కృష్ణమూర్తి విజ్ఞప్తి

వరంగల్, మే 28

కర్నూల్ బీడీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు లేబర్ కమిషనర్ చొరవ చేసుకోవాలని వరంగల్లు బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి కోరారు.

కార్మికుల సమ్మెకు వారి న్యాయమైన కోర్కెలకు ఆయన హృదయపూర్వక మద్దతు నిస్తూ వారికి రు. 40 సహాయంగా ఎంపారు, నిస్తూ వారికి రు. 40 సహాయంగా ఎంపారు.

మందుల ధరల తగ్గింపు ఉత్తర్వు

ఉత్పత్తిదారుల కుట్రలను నిరోధించేందుకు చర్యలు

కేంద్ర ఆరోగ్య, రసాయనాల,మంత్రిత్వశాఖల సంప్రదింపులు

న్యూఢిల్లీ, మే 29

కేంద్ర ప్రభుత్వం విధించిన మందుల కంట్రోలు ఉత్తర్వు దృష్ట్యా మందుల పరిశ్రమలో సంక్షోభం కల్గిద్దామని మందుల ఉత్పత్తిదారులుచేసే ఎలాటి సవాలు ప్రయత్నాలనైనా అరికట్టేందుకు, తక్షణ చర్యలు చేపట్టే విషయమై కేంద్ర ప్రభుత్వం పథకాలు వేస్తున్నది.

ఈ విషయమై చర్చించేందుకుగాను పెట్రోలు, రసాయనాల మంత్రి శ్రీ త్రిగుణ సేన్, ఆరోగ్యమంత్రి శ్రీ కె. కె. షాలు రెండు మంత్రిత్వశాఖల అధికారులు, డ్రగ్ కంట్రోలర్‌తో సహా నిన్న సమావేశమైనారు.

మందుల ధరల తగ్గింపు ఉత్తర్వును అమలుపర్చేందుకుగాను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ఆరోగ్యశాఖల మందుల కంట్రోలు ఉద్యోగుల ఎని విధానం ఎటిష్ట మైనదిగా మారుతుంది

మందుల ధరల తగ్గింపువల్ల మందుల స్థాయిలో కల్తీలు వస్తాయని ఎన్నడలాయేహానని ప్రభుత్వం భయపడుతోంది కాబట్టి కేంద్ర నిరాక్షణాధికారులు మందులనమూనాలను సేకరించి ధరలు తగ్గిన మందుల స్థాయి దిగజారకుండా కనిపెట్టాల్సిందిగా, అందుకు తగు ప్రత్యేక దర్యాప్తు గైకొనాల్సిందిగా ప్రభుత్వం కోరుతోంది.

కెమిస్టులు, డ్రగ్గిస్టులు మందుల ధరలు తగ్గాయన్న కోపంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది కల్గించే ఎత్తుగడలు చేపడతారేమోనని అనుమానంతో, అవసరమైతే మందులసంపదిజీకి రాష్ట్రప్రభుత్వపై ద్వ్యంసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్దేశించి వుంచేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

(డ్రగ్గిస్టులు, కెమిస్టులు తమ కమిషన్‌ను పెంచుతే తప్ప మందులనంపిణీకి రాష్ట్రప్రభుత్వపై ద్వ్యంసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్దేశించి వుంచేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

(డ్రగ్గిస్టులు, కెమిస్టులు తమ కమిషన్‌ను పెంచుతే తప్ప మందులనంపిణీకి రాష్ట్రప్రభుత్వపై ద్వ్యంసంస్థలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్దేశించి వుంచేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని కోరవచ్చునని తెలుస్తున్నది.

గ్రామీణ ప్రాంతాలలో ఉద్యోగం

న్యూఢిల్లీ, మే 29

కేంద్ర మంత్రివర్గంలో కుటుంబ నియంత్రణశాఖ స్టేట్ మంత్రిగా వుంటున్న డాక్టర్ యస్. చంద్రశేఖర్ మంత్రి పదవి నమలుకొని అమెరికాలో ఉద్యోగంకోసం పోయారు.

ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి 35 వేల డాలర్ల జీతంమీద తమ్మటి తమ్మరను విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఆహ్వానించారు.

ఈ పదవికి చంద్రశేఖర్ తాత్కాలికంగా అంగీకారం తెలిపారట

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో రాజ్యసభకు ఎన్నిక కావందున, డాక్టర్ చంద్రశేఖర్, శ్రీమతి పుష్పలతాదాస్, శ్రీమతి జానానాథ్ పాల్‌సింగ్, మంత్రి పదవుల గడువు మే 31 వ తేదీతో ముగుస్తుంది ఇవి వరకే వారు రాజీనామా చేశారు. కాని పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా యీ నెలాఖరు వరకు మంత్రులుగా వుండమని విరిని ప్రధాని కోరారు.

సూయజ్ వెంట ఇజ్రాయిల్ దాడులు

లెక్సిస్, మే 29

సూయజ్ కాల్వవెంట తూర్పుతీరంలో ఇజ్రాయిల్ విమానాలు ఈరోజు తమిష్టి స్థావరాలమీద రెండు గంటలపాటు దాడులు చేశాయి. అన్ని విమానాలు సురక్షితంగా తిరిగి వచ్చాయని ఇలో అపీ ప్రకటన తెలిపింది.

మందుల ధరల తగ్గింపు ఉత్తర్వు

ప్రమాణస్వీకారం

(1 వ పేజీ తరువాయి)

ఈమె 1940 లో వివాహమాడారు. తర్వాత సిరిమావో సింహళ రాజకీయ రంగంలో ప్రవేశించి చురుకైన పాత్ర నిర్వహించారు.

1959 లో బండారు నాయకే హత్య గావింపబడటంతో ఆ తర్వాత పదవీ రంగంలో సింహళ ప్రభుత్వ సారథ్యాన్ని చేబట్టి స్వప్రతిభ మహిళాప్రధానిగా ప్రపంచ ప్రజల మన్ననలు చూరగొన్నారు.

ప్రధాని పదవిని అయిష్టంగా చేపట్టినా ఆమె సమర్థవంతంగా నిర్వహించారు.

1960 జనరల్ ఎన్నికలలో ఆమె పార్లమెంటులో పోటీ చేయకుండా తన యావత్ శక్తిని లంక ప్రేమం పార్టి అభ్యర్థుల విజయానికి వినియోగించారు.

"నాకు అధికారం అక్కరలేదు. నా భర్త నిర్వహించిన రాజకీయాలను ముందుకు తీసుకుపోయే పార్టి అభ్యర్థులకు నాయకత్వం నా విధిగా భావిస్తాను" అని ఆమె ప్రకటించారు.

1960 ఎన్నికలపై ఆమె ప్రభావం బాగా పడింది 151 సీట్లలో 46 స్థానాలు లంక ప్రేమం పార్టికి లభించి రెండో పెద్దపార్టిగా పార్లమెంటులో ఆవిర్భవించింది.పార్టి ఏమైనా ప్రభావం బాగా పెరిగి. జూలై ఎన్నికలలో లంక ప్రేమం పార్టి. కమ్యూనిస్టుపార్టి లంకసమసమాజపార్టీల సంఘటన విజయం సాధించింది.

సిరిమావో ఎన్నికల ప్రచారానికి స్వయంగా సారథ్యం వహించి నిర్వహించారు ఆమె పార్టికి పార్లమెంటులో 78 సీట్లు మెజారిటీ లభించింది.

తర్వాత పార్లమెంటు ఎన్నికలకు సెనెట్‌కు ఎన్నికలయి, ప్రప్రథమ మహిళా ప్రధానిగా సింహళ ప్రభుత్వాధిపత్యం వహించారు. ప్రధాని పదవి చేబట్టిన మొదటి సంవత్సరంలోనే అనేక ప్రగతిశీల సంస్కరణలు తెచ్చారు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేయకుండా హామీ యివ్వని విద్యాలయాలు మరికొన్ని మిగతా స్కూళ్ళన్నింటిని స్వాధీనం చేసుకొని దేశమంతటికి ఒకే రకమైన విద్యా విధానాన్ని అమలుపర్చారు.

సింహళ భాషను ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టులలో అధికార భాషగా చేశారు. జీవన శైలి వ్యాపారాన్ని స్వాధీనం చేసుకొని తన సోషలిస్టు తరహా కార్యక్రమం అమలుకు నాందిపలికారు.

విడియుడే స్వభావంగల సిరిమావో ఈ కాలంలో స్థిర చిత్తురాలుగా, పరిపాలనా దక్షత గల నిజమైన మజిగా ప్రఖ్యాతిగాంచారు.

జాతీయ రాజకీయాలతోపాటు, అంతర్జాతీయ రాజకీయాలలో కూడా ఆమె ముందడుగు వేశారు. 1961 మార్చిలో ప్రత్యేకంగా ఆమె అధికారయుతంగా దేశంవదలి లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సదస్సు హాజరయ్యారు. ఆ మహా సభ రెండు విధాలుగా విశిష్టమైనది. కామన్‌వెల్త్ నుండి ఆ సమావేశంలోనే దక్షిణాఫ్రికా వైదొలిగింది.

ప్రత్యేకంగా కామన్‌వెల్త్ మంత్రుల ఒక ఆసియా దేశం తరపున ఒక మహిళ నాటి ప్రధానుల సరసన కూర్చునే గౌరవం లభించింది

ఆనే సంవత్సరం సెప్టెంబరులో బెల్గ్రేడ్‌లో జరిగిన అలీన దేశాల సమావేశానికి సిరిమావో హాజరయ్యారు. ఈ సభలో మహిళగా, మాతృమూర్తిగా, ఆమె చేసిన ఉద్వేగపూరిత, ఉన్నతమైన సలహా దేశాల ప్రజల్ని ఉత్తేజితుల్ని చేసింది ప్రపంచ ఎత్తిలలన్నీ ఎకాగ్రతతో ఆమె ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించాయి

"అణుయుగాన్ని ధ్వంసప్రధానానికి లోనయి, తమపిల్లల ఆశల అస్తిత్వపు పాలవుతారంటే ప్రపంచంలో ఏ తల్లి సహించజాలదు" అని ఆమె స్పష్టం చేశారు.

1965 లో భారత-చైనా సరిహద్దు సంఘర్షణ తర్వాతరెండుదేశాలమధ్య సత్యశాంతుల సమస్యను తీసికొని మరోసారి శ్రీమతి సిరిమావో ప్రపంచ ప్రజల్ని ముగ్ధుల్ని చేశారు. భారత-చైనా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో ప్రతిపాదనలపేర ఆమె చేసిన సూచనలు శాంతి కాముకుల మన్ననలు పొందాయి. భారతదేశం ఆమె ప్రతిపాదనలను ఆమోదించింది, కొలంబో దేశాల సూచనపై చైనాచే ఆ ప్రతిపాదనలు అంగీకరించబడటానికి ఆమె పెకింగ్ వెళ్ళారు కాని చైనా నాయకుల మొండిపట్టువల్ల ప్రతిపాదనలు కాలగర్భంలో కలిసిపోయాయి.

వివిధపార్టీల బలాబలాలు ఇలావున్నాయి:

శ్రీ లంక ప్రేమంపార్టి	90
ట్రాట్స్కీ సమసమాజపార్టి	19
కమ్యూనిస్టుపార్టి	6
అధికార యునైటెడ్ నేషనల్‌పార్టీ	17
తమిళ ఫెడరల్‌పార్టి	13
తమిళ కాంగ్రెస్	3
ఇండిపెండెంట్లు	2
మొత్తం	151

సింహళ పార్లమెంటులోని 157 స్థానాలలో 151 స్థానాలు ప్రజా ప్రతినిధులు ఎన్నుకోబడేవి మిగతా ఆరు ప్రధాని సలహాపై గవర్నర్ జనరల్ నామినేట్ చేస్తారు. ప్రస్తుతం ఒక స్థానంలో నామినేషన్ వేసిన అభ్యర్థి మరణించడంతో ఎన్నిక వాయిదా పడింది. ఒక స్థానంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది

మొత్తం 150 స్థానాలలో శ్రీలంక ప్రేమమ్ పార్టీ, లంక సమసమాజపార్టీ, కమ్యూనిస్టు పార్టీల ఐక్య సంఘటనకు 115 స్థానాలు లభించాయి

వి టి బి. విలేకరి యింకా యిలా వ్రాస్తున్నారు:

"శ్రీమతి బండారునాయకే శ్రీ లంక ప్రేమమ్ పార్టి, యితర వామపక్ష ఐక్య సంఘటన భాగస్వామ్య పార్టీలైన ట్రాట్స్కీ, లంక సమసమాజ పార్టి, కమ్యూనిస్టుపార్టీల విజయానికి చాలా సానుభూతి వున్న సంఘటన. సోషలిస్టు వ్యవస్థను నిర్మించాలన్నదే తమ ధ్యేయం అని శ్రీమతి బండారు నాయకే ఎత్తిచూపింది. గతంలో శ్రీమతి సిరిమావో ఇరువురు నాయకే యిలాంటి సోషలిస్టు భావాలతోనే, పీడిత, తాడిత ప్రజల సంపూర్ణ సహకారంతోనూ, అధికారంలోనికి వచ్చారు. సర్ జాన్ కోటేలావాలా నాయకత్వాన్నవున్న యునైటెడ్ నేషనల్ పార్టీ ప్రజా సహకారంతో చిత్తుగా ఓడిపోవాలి.

తన విధానాలకూడా బండారునాయకే విధానాలేనని పంటాపథంగా శ్రీమతి బండారు నాయకే స్పష్టంచేస్తూ పూనాలదేవారికి ఆత్మస్థైర్యం కల్గించి డిల్లీ సేనానాయకే మీద ప్రయోగించబడ్డ విజయం సాధించారు.

శ్రీమతి సిరిమావోమీద సేనా నాయకేకు మూడింట రెండువంతులు మెజారిటీ వుండడం చాలా ప్రముఖమైన విషయం.

సింహళ రాజ్యాంగ స్వాతంత్ర్యం పొందిన తరువాత ఏ ప్రధుత్వానికి యింతటి స్థిరత్వం ఏర్పడలేదు. ఈ మెజారిటీ ఆమెకు అనేక విధాల ఉపయోగపడుతుంది. రాజ్యాంగ సవరణకు, ద్వాంకుల జాతీయకరణ, రిజర్వు కంపెనీలను పట్టుకొని వుంచుకున్న విదేశ ఏజెన్సీలపై ఆజమాయిషీ వుండడానికీ, యీ మెజారిటీ ఉపయోగపడుతుంది.

నూతన రాజ్యాంగం రూపొందించడానికి వీలుగా కొత్తదైన 7 వ పార్లమెంటును రాజ్యాంగ నిర్ణాయక సభగా మరి మేయించాలని ఆమె తన ఎన్నికల ప్రణాళికలో తెలిపింది.

సోషలిస్టు ప్రజాస్వామ్య లక్ష్యాలను సాధించడానికి, పౌరులందరికీ ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛ సంపాయించడానికి నూతన రాజ్యాంగం రూపొందించాలని ఆమె తెలిపారు.

అనుకున్నదానికంటే ఆమెకు అధికంగా ప్రజల ఆదరణలు లభించాయి. యునైటెడ్ నేషనల్ పార్టీ పాలనలో రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల జీవనవ్యయం పెరుగుదలవల్ల ప్రజలలో తీవ్రమైన అసంతృప్తి జ్వాలలు చెలరేగాయి.

తొలి వార్తలు

కొలంబో, మే 28

నూతన ప్రభుత్వం యేర్పాటు చేయవలసిందిగా గవర్నర్ జనరల్ విలియమ్ గోపల్లవ శ్రీమతి బండారునాయకేను ఆహ్వానించిన తరువాత యీ రోజు రాత్రి ఆమె తన సహచరులతో చర్చలు ప్రారంభించారు.

సింహళంలో నూతన సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే సమస్యపై ఈ చర్చలు జరుగుతున్నాయి.

రేపు ఉదయం శ్రీమతి బండారు నాయకే ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విజయవార్త విన్న తరువాత కొంత సేపు శ్రీమతి బండారునాయకే కొలంబోకు 38 కిలోమీటర్ల దూరంలోవున్న తన నివాస గృహంలో గడిపారు.

ప్రత్యేక ప్రార్థనలు జరిపి బుద్ధుని విగ్రహానికి కీ॥ శే॥ బండారునాయకే విగ్రహానికి పూలమాలలువేశారు.

"పనిపాయిన బండారు నాయకే సజీవంగా వున్న బండారు నాయకే కంటే దృఢమైన వ్యక్తి"అని ఆమె తన విజయవార్తల అనంతరం పత్రికలవారితో మాట్లాడుతూ అన్నారు.

"నేను గెలిచింది ఆ విజయమంటే గత 5 సంవత్సరాలుగా ప్రజలు నానుమాతనలు విన్నారు" అన్నారు.

ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మే 23

సింహళ రాష్ట్రీయ ఎన్నికలలో అఖండ విజయం సాధించిన శ్రీమతి సిరిమావో బండారునాయకేను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు అభినందన సందేశం పంపించారు.

శ్రీమతి సిరిమావో బండారునాయకేను ప్రధాని పంపించిన కేబుల్‌లో యింకా యిలా వుంది.

"సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించిన మీకు నా హృదయపూర్వక అభినందనలు, రానున్న సంవత్సరాలలో అభివృద్ధిగల మన్న ప్రస్తుతం వున్న సమైక్య సంబంధాలు యింకా సుదృఢం గాగలవని విశ్వాసంతో వున్నాను."

భారత-సింహళ ఒప్పందం

భారత-సింహళ దేశాల మధ్యగల సమస్యల పరిష్కారానికి ఆమె చేసిన కృషి అమోఘమైనది సింహళంలో భారత సంతతి ప్రజల పౌరసత్వ సమస్యపై 1964 లో శ్రీమతి-సిరిమావో మధ్య ఒప్పందం జరిగింది

దాదాపు 15 సంవత్సరాలు అపరిష్కృతంగా వున్న ఈ సమస్య పరిష్కారానికి సింహళ ప్రభుత్వాధినేతగా ఆమె చూపిన నేర్పు, దక్షత మనవనాదిని.

1964 లో దేశంలోని గుత్త వర్తకులపై ఆంక్షలు విధించడానికి తేదలచిన బిల్లు పార్లమెంటులో ఒక్క ఓటుతేడావల్ల ఓటమి పొందటంవల్ల ఆమె ప్రభుత్వం ఎడిబోయింది లంకప్రేమంపార్టి లోపమిరవాదుల వెన్నుపోటు కారణంగా ఆమె తేదలచిన ప్రగతిశీల సంస్కరణలకు తాత్కాలికంగా అవరోధం ఏర్పడింది, కాని ఈ పార్టి సింహళ ప్రజల ఆమెకు కలిసినీ ఎడుగని విశ్వాసం చూపారు.

బౌద్ధమతావలంబి అయిన సిరిమావోకు ఇద్దరుకుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

గోధుమ బదులు పత్తి దిగుమతి

అమెరికాకు భారత్ అభ్యర్థన

వాషింగ్టన్, మే 29

గత అక్టోబరులో పి. యల్. 480 పథకం క్రింద కుదిరిన ఒప్పందం తాలుకు దిగుమతి చేసుకోవలసిన 800 వేల టన్నుల గోధుమల బదులు, పత్తి దిగుమతి చేసుకోవాలని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

జూన్ 30వ తేదీతో ఆ ఒప్పందం ముగియనున్నది. దిగుమతి చేసుకోవలసిన గోధుమల విలువ 4.64 కోట్ల డాలర్లు పుంటుంది గోధుమకన్నా పత్తి అత్యవసరమని భారతదేశం అమెరికా వ్యవసాయశాఖకు తెలిపింది.

1971 ఆర్థిక సంవత్సరానికి పి యల్. 480 క్రింద అమెరికానుంచి స్వీకరించే ఋణం గణనీయంగా తగ్గనున్నది.

ఇప్పుడు గోధుమ బదులు పత్తి యివ్వటానికి సమ్మతించినే మొదట అందనా వేసిన 30 లక్షల టన్నుల బదులు 1970లో 18 లక్షల టన్నుల గోధుమ మాత్రమే దిగుమతి చేసుకున్నట్లు అవుతుంది.

1971వ సంవత్సరంలో 30 లక్షలటన్నుల గోధుమ, 135 వేల టన్నుల సోయాబిక్కుడు గింజలు, 3 లక్షల బేళ్ళు పత్తి దిగుమతికి ఋణం యివ్వవలసిందిగా భారత ప్రభుత్వం అమెరికాను ఆదివరకే కోరివుంది

ఇండియన్ బ్యాంక్ బ్రాంచి ఆఫీసు

మొఖాసామున్యాలంపాడులో

విజయవాడ, మే 27

ఇండియన్ బ్యాంకు బ్రాంచి కార్యాలయం యీ రోజు ఉదయం యిక్కడ మొఖాసా మున్యాలంపాడులోని శ్రీ జి. యస్. రాజు ఏలి రామభద్ర భవనంలో జిల్లా మేనేజరు శ్రీ ఎన్. సోమేశ్వరరావుగారిచే ప్రారంభోత్సవం చేయబడింది

ప్రారంభోత్సవానికి చాలామంది ప్రముఖులు, స్థానికప్రజలు విచ్చేశారు. చాలామంది పౌరులు వేడి అక్కౌంట్లు ప్రారంభించి, డబ్బు డిపాజిట్ చేసుకున్నారు నూతనబ్రాంచి ఏజంటు శ్రీ ఎండ్లపోలు కామేశ్వరరావుగారు జిల్లా మేనేజరుకు పుష్పమాలలు సమర్పించి, స్వాగతం చెప్పారు.

ఈ బ్రాంచి ప్రారంభంలో ముత్యాలంపాడు, సత్యనారాయణపురం, రైల్వే క్వార్టర్స్, సిమెంటు ఫ్యాక్టరీ, కేదారేశ్వరపేట, అజిత్‌నగర్ వానులేగాక, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకుగూడ యీ బ్రాంచివలన సౌకర్యం ఏర్పడిందని విజయవాడ 1 టౌన్ ఏజంటు శ్రీ కె. వి. రామమూర్తిగారు చెప్పారు

దక్షిణాదిలో పంత్ పర్యటన

న్యూఢిల్లీ, మే 28

ఉక్కు ఫ్యాక్టరీలను నెలకొల్పనున్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రరాజధానులలో పర్యటించడానికి ఉక్కుశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంత్ న్యూఢిల్లీనుండి రేపు బయలుదేరుతున్నారు.

ఉక్కు ఫ్యాక్టరీల విషయమై ఈ రాష్ట్రాలతో ఆయన ప్రాథమిక సంప్రదింపులు జరుపుతారు.

ఆర్. యస్. యస్. కార్యకర్తలపై కేసు నమోదు

పాత్రికేయులపై దాడి సందర్భంగా

న్యూఢిల్లీ, మే 28

నేషనల్ హెరాల్డు పత్రిక చీఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీ కిషోర్‌చంద్‌పై ఆర్. యస్. యస్. కార్యకర్తలు దాడి జరిపిన సందర్భంగా పోలీసులు 390, 342 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు.

శ్రీకిషోర్‌చంద్‌ను ముందు పోలీసు అసుపత్రికి తీసుకువెళ్ళి తరువాత వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు.

ఆయనకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఢిల్లీ పాత్రికేయుల యూనియన్ ఖండన

నేషనల్ హెరాల్డు పత్రిక చీఫ్ ఫొటోగ్రాఫర్‌పై ఆర్. యస్. యస్. కార్యకర్తలు జరిపిన దాడిని ఢిల్లీ పాత్రికేయుల యూనియన్ ఖండించింది.

యూనియన్ కార్యదర్శి శ్రీ సుబ్రతో ఒక పత్రికా ప్రకటన చేస్తూ, ఎమర్జెన్సీకాలపత్రికా స్వేచ్ఛకు కూడ ఆర్. యస్. యస్. ప్రమాదకరంగా తయారైందని నేటి దర్యాప్తు జరుపు చేసిందని అన్నారు.

ఈ ఎటుకు దారి తీసిన పరిస్థితులపై విచారణకు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా హోం మంత్రిని, లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎ. యస్. భూరు ఆయన కోరారు.

ఆర్. యస్ యస్‌ను నిషేధించాలని కూడ ఆయన డిమాండ్ చేశారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి చేసిన వారిపై తీవ్రమైన చర్యలు తీసుకోవాలని న్యూస్ పేపర్‌మెన్ అసోసియేషన్ డిమాండ్ చేసింది

ఢిల్లీ మేయరు సమర్థన

నేషనల్ హెరాల్డు చీఫ్ ఫొటోగ్రాఫర్ శ్రీ కిషోర్‌చంద్‌పై ఆర్. యస్. యస్ కార్యకర్తలు దాడి జరిపిన సందర్భంగా పోలీసులు 390, 342 సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు.

శ్రీకిషోర్‌చంద్‌ను ముందు పోలీసు అసుపత్రికి తీసుకువెళ్ళి తరువాత వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చేర్చారు.

ఆయనకు తీవ్రమైన గాయాలు తగిలాయి.

బెంగాల్‌లో నక్సలైట్ల అరెస్టులు

కలకత్తా, మే 28

బెంగాల్‌లో నక్సలైట్లనే పేరిట అరెస్టులకు వారంట్లు ఇవ్వబడిన 30 వేల మందిలోనూ 20శాతంమందిని ఇప్పటికి అరెస్టు చేసినట్లు జరిగిందని ఒక పోలీసు అధికారి చెప్పారు

ఇందులో ఒకే వ్యక్తిపై ఎన్నో వారంట్లు కూడా ఉన్నాయి. పోలీసు సంఖ్య చాలకా, రాకపోకల సౌకర్యాలులేక జాప్యం అరెస్టు చేయలేకపోతున్నట్లు ఆ అధికారి అన్నారు.

ప్రత్యేకంగా ఒక అడిషనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు ఈ వారంట్లకోసమే నియమించబడ్డారని అధికారి చెప్పారు.

జంషెడ్‌పూర్ సమీపంలో ఘాట్సిలాలో పోలీసు ఇన్‌స్పెక్టర్ ఇంటిపై బాంబుదాడి సందర్భంగా అనుమానంపై అన్వేషించబడుతున్న శ్రీ రామేశ్ కుమార్ దాస్‌ను మీరుత పోలీసులు నేడు అరెస్టు చేసినట్లు బైదారా నుండి వచ్చిన సమాచారం తెలుపు తున్నది.

అదనపు కాల్పుల అనంతరం మరో 24 మందిని కూడా అరెస్టు చేసినట్లు అధికార ప్రకటనలో తెలిపారు.

ఘాట్సిలాలో మంగళవారంనాడు నక్సలైట్లు కొందరు ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలోకి మందిసీట్లు తాగేందుకని చెప్పి పిస్టాలు పేల్చి సెంట్రిని తుపాకిని తమకు స్వాధీనపర్చాల్సిందిగా కోరారు.

ఈ హడావుడిలో సెంట్రీకుపాకి పేలింది వెంటనే నక్సలైట్లు ఒక జీపులో పారిపోయారు. తరువాత ఆ జీపు కాలుగుడ ఆదవుల్లో దొరికిందిగాని మనుషులు కాదు మాత్రం లేదు.

దాదాపు 40మంది నక్సలైట్లు ఆజీపులో ఉండి ఉంటారని భావించడమైంది

స్వాధీన పర్చుకున్న జీపులో బాంబులు కర్రలు ఆయుధాలదొరికాయని, బండిలోపల నెత్తురు మరకలుకూడా కన్పించాయని అధికారులు చెబుతున్నారు.

ఇక్కడ దేశంలోని అతి పెద్దదైన అణుశక్తి కమిషన్‌కు చెందిన యురేనియం పారిశ్రామిక కేంద్రంకూడా ఉంది.

ఈ ఆదవులలో ఇప్పుడు 500 మంది పోలీసులు. ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ముగ్గురు పోలీసు సూపరింటెండెంట్లు నాయకత్వాన నక్సలైట్లకై గాలింపు సాగిస్తున్నారు.

అరెస్టయిన నక్సలైట్ శ్రీదాస్‌కు ఒక వేలు దెబ్బతిందని, కడుపుపై కాలినగాయాలు కూడా ఉన్నాయని తెలుస్తున్నది. శ్రీ దాస్‌పై మరొక కేసు కూడా పెండింగులో ఉంది

ఈ అరెస్టయిన వారిలో బ్రిటిషు జాతీయులు కూడా ఒకరు ఉన్నట్టు తెలుస్తున్నది. ఆమె పేరు మేరీ పేలర్ అని ఆమెచెప్పారు.

నక్సలైట్ల గ్రూపులో కాల్పులు జరిగిన అనంతరమే అరెస్టు చేయటం జరిగిందని అధికారులు అంటున్నారు. కాల్పులలో ఎవరూ గాయపడలేదన్నారు.

ఐక్యసంఘటన పునరుద్ధరణకు వ్యతిరేకత

అజయముఖర్జీ వెల్లడి

కలకత్తా, మే 28

మార్క్సిస్టులతోకూడిన పూర్వపు ఐక్యసంఘటనను పునరుద్ధరించుటకు తమ పార్టీ వ్యతిరేకిస్తుందని బంగ్లాకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అజయ కుమార్ ముఖర్జీ నేడిక్కడ చెప్పారు.

మార్క్సిస్టుపార్టీతో ఎలాంటి సంబంధాలను పెట్టుకోవాలని బంగ్లాకాంగ్రెసు కోరటం లేదన్నారు. మార్క్సిస్టులు ప్రదర్శించిన అవైక్యత, దురుసుతనం ధోరణి ఐక్యసంఘటన జరిపోవుటకు దారితీసిందని ఆయన అన్నారు.

8 పార్టీల ఐక్యసంఘటనలో బంగ్లాకాంగ్రెస్ చేసే విషయాన్ని గూర్చి మే 30 న పార్టీ కార్యవర్గం చర్చిస్తుందని ఆయన చెప్పారు.

ఈ విషయమై 8 పార్టీలనుండి బంగ్లాకాంగ్రెసుకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు.

పశ్చిమబెంగాల్‌తో ప్రణాళికా సంఘ సభ్యుని చర్చలు

న్యూఢిల్లీ, మే 28

పశ్చిమబెంగాల్ వార్షిక ప్రణాళిక, పంచవర్ష ప్రణాళికలలోని వ్యవసాయరంగ కార్యక్రమాలను గూర్చి చర్చించడానికి ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ బి. వెంకట సుబ్బయ్య జూన్ 2 న కలకత్తా వెళ్తారు.

ఆయన అక్కడ నాలుగురోజులు పైన విషయాలపై చర్చిస్తారు.

వ్యవసాయరంగ కార్యక్రమాలు ముఖ్యంగా మరమరోక కార్యక్రమం, నీటిపారుదల వ్యవసాయ కార్మికులు, ఎస్సీలు రైతులు మహిళలపై ఆయన రాష్ట్రప్రభుత్వ అధికారులతోచర్చలు జరుపుతారని భావిస్తున్నారు.

మదాయిలో శాంతి బృందం పర్యటన

ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నిర్ణయం

తిరువనంతపురం, మే 28

కేరళ ఐక్యసంఘటన సమన్వయ కమిటీ నేడిక్కడ సమావేశ మయింది హింసాయుత పద్ధతులు జరిగిన మదాయికి అరుగు పక్కల శాంతి బృందాన్ని జూన్ 3వ తేదీన పంపి, అక్కడి ప్రజలకు, జరిగినహింసను విచ్ఛిన్నం చేయటానికి సమావేశం నిర్ణయించింది.

రెండు గంటలపాటు సమావేశం జరిగిన అనంతరం, సమావేశం రేపటికి వాయిదా పడిందని కేరళ కాంగ్రెసు ప్రచార కార్యదర్శి శ్రీ దాక్షిణ్య పిళ్లై చెప్పారు.

బి యస్. పి రాష్ట్ర పార్టీ కార్యదర్శి కూడా జరుగుతాయని, అందువల్ల వారికి అనుకూలంగా పుండేట్లు రేపటికి యిదివాయిదావేయబడిందని ఆయన వివరించారు.

రెండురోజులపాటు జరిగిన ఆ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్, హోం శాఖ అధ్యక్షులు నయ్యద్ అబ్దుల్ రహమాన్ బఫాకి తంగల్, శ్రీ కరుణాకరన్ (పార్టీ ముందు సభ్యులు) శ్రీ శ్రీధరన్, శ్రీ కురూప్ లతోసహా అందరు రాష్ట్ర మంత్రులు, హోం కార్యదర్శి. అయితే క్విలాన్‌లో ముఖ్యమైన పనిపై ఉన్న శ్రీ కొరాన్ హాజరుగాలేక పోయారు.

ఇంకా కేరళ కర్షక పార్టీ అధ్యక్షులు శ్రీ యం. యం. జాకబ్‌కూడా హాజరుకాలేదు. ఆయనస్థానే శ్రీ జోసెఫ్, శ్రీ జాన్‌లు ప్రాతినిధ్యం వహించారు.

పి. యస్. పి. చేరిక సమస్య

కమిటి చర్చించిన ప్రధానమైన అంశాల్లో 'ఐక్యసంఘటనలో చేరేందుకు పి యస్ పి, అభ్యర్థిన ఒకటి. దీనికి జనసంఘ సభ్యులు శ్రీ కురూప్ పి యస్. పి ప్రవేశానికి తీవ్ర అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తోంది.

నిన్న ఇక్కడ జరిగిన సమావేశమయిన బి. యస్. పి. రాష్ట్ర కమిటి, ఐక్య సంఘటన సమన్వయ కమిటీలోనికి పి. యస్. పి. ప్రవేశించవలసిన తీర్మానించినట్లు తెలుస్తోంది. వారింకా పి. యస్. పి. ప్రవేశం ఇతర భాగస్వామ్యపార్టీల వైఖరిని గూడా చర్చించి పి యస్ పి ని బహిష్కరించాలనీ, సమన్వయ కమిటీకి దూరంగా ఉంచాలనీ నిర్ణయించిందని తెలుస్తుంది.

మదాయి సమస్యను వాయిదా వేయలేదని తెలుస్తోంది.

ఇంజనీరింగ్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనాలు

ఫరిస్సాలో

భువనేశ్వర్, మే 28

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ పరిశ్రమలో నైపుణ్యంలేని కార్మికులకు కనీస వేతనాలను నూచించడానికి నియమితమైన కమిటీ సిఫార్సులను ఒరిస్సా ప్రభుత్వం ఆమోదించింది.

కేంద్ర పబ్లిక్ సిఫార్సుల దృష్ట్యా సమన్వయ పరిశీలనకు ఈ కమిటిని ప్రభుత్వం నియమించింది

50 నుంచి 250 వరకు కార్మికులు పని చేస్తున్న ఇంజనీరింగు పరిశ్రమలో నైపుణ్యం లేని కార్మికులకి కనీస వేతనం రు. 108 లు ముట్టుతాయని నేటి ప్రభుత్వ ప్రకటన తెలిపింది

తేడాన్ను కడుపుభత్యాన్ని జీవనవ్యయ సూచీతో కలుపుతారు.

అర్ధనైపుణ్యం గలిగిన, నైపుణ్యం గలిగిన కార్మికులకు, ఇతర తరగతులకు చెందిన కార్మికులకు కనీస వేతనాన్ని ఆయా పరిశ్రమలలోని కార్మికుల, పుద్యోగుల మధ్య చర్చలద్వారా నిర్ణయించడం జరుగుచుందని కమిటీ సిఫార్సులలో తెలియవచ్చింది.

మజ్దూర్ యూనియన్ తప్పుడు ప్రచారం

హరిహరరావు ఖండన

హైదరాబాద్, మే 29

ఆర్. టి సి ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ హరిహరరావు 25 వ తేదీన మెదక్ డిపోలో ప్రసంగిస్తూ మజ్దూర్ యూనియన్ చేస్తున్న విచ్ఛిన్నకర కార్యకలాపాలనుగూర్చి వివరంగా వివరించారు.

మజ్దూర్ యూనియన్‌కు చెందిన వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ, విచ్ఛిన్న కరశక్తులవల్ల ఆర్. టి సి. కార్మికులు జాగరూకులై మెలగాలని ఆయన హెచ్చరించారు.

11 రోజుల సమ్మె వేతనం పాడించిన విషయంగూర్చి యూనియన్ కార్యదర్శి శ్రీ రాము వివరించారు.

వేతన సంఘ సిఫార్సులను యూనియన్ తిరస్కరించిన విషయంగూర్చి కూడా ఆయన కార్మికులకు తెలియచేశారు.

వేతనాలను హెచ్చింపచేయడానికి, అలవెన్సులు, గ్రాట్యూటీలు సాధించడానికి యూనియన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు.

వేతనాల పెంపుదలకి మజ్దూర్ యూనియన్ మాత్రమే ప్రయత్నిస్తున్నదన్న తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు

మజ్దూర్ యూనియన్ కార్యకలాపాలు పరోక్షంగా కార్పొరేషన్‌కే లాభదాయకంగా ఉంటున్నవనికూడా ఆయన తెలియ చేశారు.

భారత్‌కు విదేశీ సాయం

గత యేడాదికంటే యెక్కువగా వుండగలదని ప్రపంచ బ్యాంక్

పారిస్, మే 28

ఈసంవత్సరం భారతదేశానికి గత సంవత్సరం లభించిన 825 మిలియన్ డాలర్లకంటే అధికంగా విదేశీ సాయం రావచ్చునని తెలుస్తున్నది.

అంతర్జాతీయ కన్సార్టియం సమావేశం తరువాత ప్రపంచ బ్యాంక్ అగ్నేయాసియా శాఖ డైరెక్టర్ పి. పి యం. బార్గిర్ పత్రికల వారితో ప్రసంగిస్తూ నేడు ఈ విషయం చెప్పారు.

1969 70 లో భారతదేశ ఆర్థికపరిస్థితి మెరుగుపడిందని ఈ 12 దేశాల కన్సార్టియం ఒక ప్రకటనయిస్తూ తెలిపింది.

ఎగుమతులు గూడా పెరిగాయని అభిప్రాయ పడింది.

బి. కె. డి. లో ఇరువురు శాసన సభ్యుల చేరిక

లక్నో, మే 29

సంయుక్త సోషలిస్టు పార్టీ శాసన సభ్యుడు శ్రీ తేజ్‌లాల్‌సింగ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జగదీశ్ గాంధీ నేడు ఉత్తర ప్రదేశ్ బి. కె. డి. శాసన సభా పార్టీలో చేరిపోయారు.

స్పీకర్ శ్రీ శేఖ్ నేడీ విషయం శాసన సభలో ప్రకటించారు.

వీరి కలయికతో బి. కె డి. శాసన సభ సంఖ్య 99 కి పెరిగింది. ఉత్తరప్రదేశ్ శాసన సభ మొత్తం సంఖ్యాబలం 426.

శాసనసభలో ఇటువంటి ప్రకటనలు చేస్తే పార్టీ ఫిరాయింపులు ఎక్కువగా జరిగేదుకు అవకాశాలున్నాయి కాబట్టి ఇలాంటి విషయాలను శాసనసభలో ప్రకటించరాదని సిండికేట్ కాంగ్రెస్ ఉపనాయకులు శ్రీ అదార్య పేర్కొన్నారు.

ఎన్నికల ప్రిసైడింగ్ అధికారుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన గుర్తించి పి యస్ పి ని బహిష్కరించాలనీ, సమన్వయ కమిటీకి దూరంగా ఉంచాలనీ నిర్ణయించిందని తెలుస్తుంది.

మదాయి సమస్యను వాయిదా వేయలేదని తెలుస్తోంది.

ఇ.ఎస్.ఐ. ఆస్పత్రి ఉద్యోగుల సమ్మె

కొనసాగింపు

హైదరాబాద్, మే 29

సనత్‌నగర్‌లోని ఇ. ఎస్. ఐ. ఆసుపత్రి ఉద్యోగులు ప్రారంభించిన సమ్మె నేటితో 12 వ రోజుకు చేరుకుంది.

ఒక అసిస్టెంటు, నాన్టెంటు ఉద్యోగ హోదాను అక్రమంగా తగ్గించివేసిన అసుపత్రి అధికార్ల దర్యాప్తు నిమిత్తం ఈ సమ్మె ప్రారంభమైంది.

ఈ సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ఆరోగ్యశాఖమంత్రి తమ ఆఫీసులో ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశానికి ఆరోగ్యశాఖ ఉపకార్యదర్శి, వైద్యశాఖ అధికారులు, ఇ యస్ ఐ అసుపత్రి సూపరింటెండెంటు, యూనియన్ ప్రతినిధులు శ్రీ రాజ్‌బహదూర్ గౌడ్, శ్రీ రామచందర్లు హాజరయ్యారు.

ఉద్యోగులకు జరిగిన అన్యాయాలను పరిశీలించడానికి తగిన ఉత్తరువులు జారీచేసే పక్షంలోనే, సమ్మెను విరమిస్తామని యూనియన్ ప్రతినిధుల సమావేశంలో తెలియజేశారు.

ఆ మేరకు ఉత్తర్వులు జారీ కానంత వరకు సమ్మె విరమించేది కొనసాగింపు జరుగుతుందని కూడా ప్రతినిధులు స్పష్టం చేశారు

జంట నగరాలలోని వివిధ ఆసుపత్రుల ఉద్యోగుల వైద్య శాఖ డిప్యూటీ డైరెక్టరు కార్యాలయంముందు గొప్పప్రదర్శనచేశారు.

వ్యవసాయ విధానంలో మార్పులు

కేంద్ర ఆహారమంత్రి సూచన

న్యూఢిల్లీ, మే 29

వ్యవసాయ విధానాన్ని వ్యష్టిగా ఒక్కొక్కరైతుకుసహాయపడే విధానంనుండి ఉమ్మడిగా అందరైతులుఅందరిఅభివృద్ధికి ఉపయోగపడే విధంగా సన్నకారు రైతులకు ప్రమోజనకరంగా సాంద్ర వ్యవసాయ పద్ధతులు చేసే విధానానికి మార్పు చేయాలని ఆహార మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నేడిక్కడ చెప్పారు.

ఇంతవరకు ఈ విధానంవల్ల సత్ఫలితాలే వస్తున్నప్పటికీ, దీన్ని దేశవ్యాపితంగావ్యవేశపెట్టడం సాధ్యంకాదని, వివిధమైన వాతావరణ పరిస్థితులు ఇరిగేషన్, వసతులు, తదితరాలు ఆ విధానానికి అవరోధం కావచ్చునని మంత్రి అన్నారు.

ఎరువు ప్రాంతంలోను ప్రతి తర్వాతికి చెందిన రైతుల అవసరాలను తీర్చే విధంగా వ్యవసాయ విధానం ఉండాలని, దానివల్లనే ఆర్థిక సామాజిక ఉద్విత్తలులేకుండా అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఒకే పొలంలో ఎక్కువ పంటలు పండించే విషయమై వ్యవసాయ పరిశోధన భారత్ కౌన్సిల్. పోషు పాండేయన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పథకాన్ని ప్రారంభిస్తూ, మంత్రి పై విధంగాచెప్పారు. వ్యవసాయ విశ్వ విద్యాలయాలు రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు పథకాన్ని పర్యవేక్షిస్తారు.

ఈ కొత్త వ్యవసాయ విధానంలో చిన్న రైతులు అభివృద్ధివల్ల ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని ఆహార మంత్రి అన్నారు

చిన్న చిన్న భూకమతాలు గల సన్నకారు రైతాంగం ఒక గ్రూపుగా ఏర్పడి సాంద్ర పద్ధతిని పాటించేందుకు తోడ్పడే విధంగా ఆ వ్యవసాయ విధానం ఉండాలని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

వ్యవసాయ అభివృద్ధి, ఉత్పత్తిని కూడా దృష్టిలో పెట్టుకోవాలని ఆయన అన్నారు.

ఈనమూనాలో ఒకే పొలంలో ఒకటికన్నా ఎక్కువ పంటలు పండించే విధానం చాలా ప్రాధాన్యతకలిగినదని మంత్రి చెప్పారు.

దేశంలో గత 15 సంవత్సరాలుగా ఒకటికన్నా ఎక్కువ పంటలు పండే పొలాల శాతం మొత్తం పొలాలలో ఈ మధ్యకాలంలో పెరగకపోవటం విచారకరమని మంత్రి అన్నారు.

దేశంలో వివిధ ప్రాంతాలలో రైతులు అవసరాలనుపుకోవటానికి వీలుగా పంట విధానాలను వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రీసెర్చి సంస్థలు, ప్రభుత్వ శాఖలు కలిసి ఎప్పటికప్పుడు సర్దుబాటుచేయాలి మంత్రి విజ్ఞప్తి చేశారు.

నదీ జలాలపై కేరళ, తమిళనాడు ఒప్పందం

మద్రాసు, మే 29

అంతర్ రాష్ట్ర నదీజలాల సంపద విషయమై తమిళనాడు, కేరళ ప్రభుత్వాల మధ్య నేడొక ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పందం ఎర్రాలలో తమిళనాడు పబ్లిక్ వర్క్సుకార్యదర్శి శ్రీ వెంకటబ్రహ్మణ్యం, కేరళ విద్యుత్, జలశక్తి కార్యదర్శి శ్రీ విశ్వనాథన్‌ల సంతకాలు చేశారు

ఈ ఒప్పందం మేరకు, పెరియార్, పెరువారి ఎల్లం నదులపై అదనంగా మరో రెండు ఆనకట్టలు నిర్మించ బడతాయి. ఈ ఆనకట్టల నిర్మాణానికి రు. 5.6 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా.

ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వం నిర్మిస్తున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు అయిన పరంబికుళం-ఆలియార్ ప్రాజెక్టుకు సంబంధించిన వర్షాలకు ఈ ఒప్పందం అంతిమ ఒప్పందంగా వుంటుంది.

ఏడాదికి 30 కోట్ల యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే పెరియార్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించినూడా ఈ ఒప్పందం ప్రభుత్వాల మధ్య మరో ఒప్పందం జరిగింది

సమన్వయ కమిటీలో పి. ఎస్. పి. కి స్థానం

ఐ. ఎన్. పి. వైఖరి

తిరువనంతపురం, మే 29

కేరళ ఐక్య సంఘటన సమన్వయ కమిటీలో పి. ఎస్. పి ని చేర్చుకోవాలని యీ రోజు సమావేశమవుతున్న సమన్వయ కమిటి నిర్ణయిస్తే మంత్రివర్గంనుండి తమప్రతినిధిని ఉపసంహరించుకుని, బయటనుండి మంత్రివర్గాన్ని ఐ యస్. పి. బలపరచవచ్చునని సూచనప్రాయంగా ఆ పార్టీ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీధరన్ నేడిక్కడ తెలియచేశారు

ఐ యస్. పి. రాష్ట్రకమిటీ రెండురోజుల సమావేశానంతరం ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ సమన్వయ కమిటీలోకిగాని, మంత్రివర్గంలోకిగాని పి. యస్. పి. ని చేర్చుకొనటాన్ని ఐ యస్. పి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని శ్రీధరన్ అన్నారు.

"యీ నిర్ణయానికి వ్యతిరేకంగా సమన్వయ కమిటి నిర్ణయిస్తే మంత్రివర్గంలో పాల్గొనకుండ బయటనుండి మద్దతును మాత్రమే యిస్తాం" అని ఆయన పేర్కొన్నారు.

ఐ. యస్. పి రాష్ట్ర కమిటి సమావేశానికి శాసనసభ్యులు, జిల్లా కమిటీల అధ్యక్ష కార్యదర్శులు వాల్గొన్నారు

నక్సలైట్ల బెదిరింపు లేఖలు

హైదరాబాద్, మే 29

ఈ మధ్య జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో వాల్గొంటే, వారి కాళ్ళు విరగకొడతామని వరంగల్ జిల్లా ముదిగొండ తాలూకాలోని పంచాయతీ సర్పంచులకు, సభ్యులకు నక్సలైట్లు బెదిరిస్తూ లేఖలు రాశారని తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ నాయకులు శ్రీ యన్. రామచంద్రారెడ్డి ప్రకటనద్వారా తెలుస్తున్నది.

ముదిగొండ తాలూకాలోని చాలా మంది పంచాయతీ ప్రెసిడెంట్లకు నక్సలైట్లు పైవిధంగా బెదిరింపుల లేఖలు రాసినట్లు ముదిగొండ మాజీ శాసనసభ్యులు తమతో చెప్పారని శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

బెంగాల్ పోలీసు దౌర్జన్యాలను ఖండిస్తూ నిరసన దినం

కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన

కలకత్తా, మే 29

బెంగాల్‌లో రాష్ట్రపతిపాలన సందర్భంగా పోలీసు దౌర్జన్యాలను ఖండిస్తూ జూన్ 19న రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దినాన్ని సంయుక్తంగా నిర్వహించాలని కమ్యూనిస్టుపార్టీ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత అటవీశాఖ మజ్దూర్ సంఘం బెంగాల్ శాఖలు నిర్ణయించాయి.

మూడు సంస్థల ప్రతినిధులు రెండు రోజులపాటు జరిగిన సంప్రదింపుల సమావేశం అనంతరం యీ నిర్ణయంగైకొనబడింది.

రాష్ట్రపతి పాలన కాలంలో పశ్చిమ బెంగాల్‌లో జోతేదార్లు, స్వార్థపరవర్గాల ప్రయోజనాలకోసం పోలీసులు జరిపిన దౌర్జన్యాలను రైతాంగ వ్యతిరేక కుట్రలను తాము ఎదుర్కొనాలి పోరాడుతామని ఈ సమావేశంలో తీర్మానించారు.

విచక్షణా రహితంగా రైతులను అరెస్టు చేయటం తక్షణం ఆపాలని, వారిపై అన్ని కేసులను ఉపసంహరించాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఐక్యసంఘటన ప్రభుత్వ పాలన కాలంలో కేటాయింపబడిన భూముల నుండి రైతులను తొలగించడమే గవర్నర్ ప్రకటించిన భూమి విధానం ఉద్దేశ్యం అని తీర్మానంలో అభిప్రాయపడ్డారు.

పురులియా, బంకురా జిల్లాలను మావోయిస్ట్ ప్రాంతాలుగా ప్రకటించి తగురీతిలో వ్యవహరించాలని సమావేశం డిమాండ్ చేసింది.

ఐక్యసంఘటన ప్రభుత్వ పాలన కాలంలో కేటాయింపబడిన భూముల నుండి రైతులను తొలగించడమే గవర్నర్ ప్రకటించిన భూమి విధానం ఉద్దేశ్యం అని తీర్మానంలో అభిప్రాయపడ్డారు.

పురులియా, బంకురా జిల్లాలను మావోయిస్ట్ ప్రాంతాలుగా ప్రకటించి తగురీతిలో వ్యవహరించాలని సమావేశం డిమాండ్ చేసింది

గిరిజన ప్రాంతాలకు రేడియో కేంద్రం

కేంద్రానికి విజ్ఞప్తి

హైదరాబాద్ మే 28

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలవారి సౌకర్యార్థం ఒక బ్రాడ్‌కాస్టింగ్‌స్టేషన్ ఏర్పాటు చేసే విషయంపై కేంద్రం త్వరితో నిర్ణయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని తెలుస్తోంది

కొంతకాలం క్రితం శ్రీకాకుళం ప్రాంతంలో ట్రాన్సుమిటరు కేంద్రం ఏర్పాటు చేయాలని ముఖ్యంగా నక్సలైట్ల కార్యకలాపాలున్నట్టా. ఈ దృష్టితోనే రాష్ట్రం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. అయితే శ్రీకాకుళంలో ప్రత్యేకంగా రేడియో కేంద్రం ఏర్పాటుచేసే కంటే విశాఖ కేంద్రం స్థాయి పెంచేందుకే కేంద్రం సుముఖంగా ఉందని తెలుస్తోంది

అందు విశాఖ కేంద్రం శక్తిని 100 కిలో వాట్లకు పెంచి, ఉత్తరాన ఇచ్ఛాపురంనుండి, దక్షిణాన కాకినాడవరకూగల గిరిజన ప్రాంతీయులకై ఇది ఏర్పాటుచేయనున్నట్టు.

నాంపెన్ దగ్గర బీకర పోరాటం

విముక్తి దళాల విజృంభణ

నాంపెన్, మే 29

రాజధాని నాంపెన్‌కు 30 మైళ్ళ దూరంలో పున్న ప్రిపెంగ్ పట్టణంవద్ద భీకర సమరం జరుగుతున్నట్లు వార్త లందుతున్నాయి.

నగరం నుండి విముక్తి దళాలను పారద్రోలేందుకు కాంబోడియా దక్షిణ వియత్నాం అమెరికా సైన్యాలు, ప్రయత్నిస్తున్నాయని కాంబోడియా సైనిక ప్రతినిధి తెలియచేశారు.

ఇక్కడకు 100 మైళ్ళ దూరంలో పున్న ప్రిపెన్ కొరకుబ్బుతోటలనుగురువారంనాడు విముక్తి దళాలు స్వాధీనం చేసుకున్నాయి, విముక్తి దళాల దాడికి తట్టుకోలేక నాంపెన్ సైన్యాలు వెనక్కు వెళ్ళాయని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

క్రాటెస్టంగ్ క్రెంక్, టాకుంగ్‌క్రాసంన్ పట్టణాలు విముక్తి దళాల స్వాధీనంలోవున్నాయని అన్నారు.

విముక్తి దళాలచే తిరిగి రబ్బరుతోట స్వా

రేడియో

ఆదివారం మే 31
శక 1892 ★ జ్యేష్ఠ - 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం : 6.00 వందేమాతరం, తులోదయం, ప్రసారవిశేషాలు: 6.10 భక్తిరంజని. 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి: 6.50 పొలం పనులు: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ. దేశభక్తి గేయం: 7.30 ఆమరవాణి సంక్ష్మిప్తకార్యక్రమము: 7.45 హిందీ పాఠం: 8.00హిం. వా: 8.15 అం. వా: 8.30 బొమ్మరిల్లు అచ్చివచ్చినముంతం నాటిక: 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం : 11.45 చిత్ర తరంగిణి: 12.30 కార్మికుల కార్యక్రమం: 1 00 హైదరాబాదు: 1.30 అం. వా: 1.40 పనిడి పండలు: 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన: చిత్రసీమ: 2.15 బాలవినోదం: 3.00 కదంబ కార్యక్రమం: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.55 ప్రసార విశేషాలు: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉ. వా: (హైదరాబాద్. కడపలకు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె.వా: 7.15 ఇంద్ర ధనుస్సు: 7.45 తరుణ భారతి: 8.15 విశ్వరథమిథునం. 8 25 ఈనాటపు పాట: 8.30 మీకు కోరిన పాటలు: 8.45 హిం. వా. (కడప . విశాఖపట్టణాలకు మాత్రమే): 9.00 అం. వా: 9.15 రాగం. తానం. పల్లవి: 10 00 విజయవాడ వలె: 10.30 అం. వా 10.35 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)
62.50 మీ (4800 కిలోసై)

ఉదయం : 6.25 వందేమాతరం: 6.30 భక్తిరంజని: 7.00 తె. వా: 7.15 సంగీత శిక్షణ: 7.30 ఆమరవాణి: 7.45 స్తుతిమాల: 7.55 సూక్తిముక్తావళి: 8.00 హిం. వా. 8.15 అం. వా: 8.30 ఎమ్. వి వరాహస్వామి గోటువాద్యం. 9.00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం. 12.30 కార్మికుల కార్యక్రమము: 1.00 రంగవల్లి: 1.30 అం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె.వా: 2.00 వాతావరణ సూచన. చిత్రసీమ: 2.15 బాలవినోదం: 3.00 కదంబ కార్యక్రమం: 4.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.55 ప్రసార విశేషాలు: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు. 6.15 ఉ. వా: (హైదరాబాద్. కడపలకు మాత్రమే) 6.25 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 గ్రామసీమలు: 7.00 తె.వా: 7.15 ఇంద్ర ధనుస్సు: 7.45 తరుణ భారతి: 8.15 విశ్వరథమిథునం. 8 25 ఈనాటపు పాట: 8.30 మీకు కోరిన పాటలు: 8.45 హిం. వా. (కడప . విశాఖపట్టణాలకు మాత్రమే): 9.00 అం. వా: 9.15 రాగం. తానం. పల్లవి: 10 00 విజయవాడ వలె: 10.30 అం. వా 10.35 వాతావరణసూచన. ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై.)
సాం 5.55 నుండి రాత్రి 10.35 వరకు
శనివారము మాత్రము
సాం 5.55 నుండి 11.05 వరకు

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలో సై.)
సాం 5.55 నుండి రాత్రి 10.35 వరకు.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోసై.)

ఉదయం : 6.55 వందేమాతరం. మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 అంబరి గీతం: 7.30 పి. లిరి: 8.00 హిం వా: 8.15 అం: వా: 8.30 అటవిడుపు: 9.15 వాద్య సంగీతం: 9.30 కళాసంగం: 10.00 హిందూతె. 10.30 ప్రసార సమాప్తి

సాయం దాడులకు వార్తా ప్రసారం: 6.30 కృష్ణరాయదారి : హరికథ: 7 00 తె. వా: 7.15 వంట సీమలు: 7.45 తరుణ భారతి: (హైదరాబాద్.) 8.15 సత్యవతి లక్ష్మీనారాయణ వయోలిన్: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 రాగం. తానం. పల్లవి: 10.00 భక్తిరంజని: 10.30 అం. వా: 10.35 జనగణమన . ప్రసార సమాప్తి.

ఎం. బి. బి. ఎస్. 2 వ ఏడాది పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 29

ఆంధ్ర విశ్వ విద్యాలయం నిర్వహించిన ఎం. బి. బి ఎస్. రెండవ యేడాది పరీక్షలలో ఈ దిగువవారు ఉత్తీర్ణులయ్యారు.

పార్టు 1

పార్శ్వకాలజీ 1111 13 14 15 16 17 19 21 22 23 24 25 26 28..ఎ 27 28 29 30 32 33 33..ఎ 34 35 36 37 38 39 40 41 42 43 44 46 46 47 48 51 52 53 54 56 57 58 59 62 64 65 66 67 68 70 71 72 73 74 75 76 78 80 81 82 83 84 85 86 306 07 08 09 10 12 13 14 15 17 19 21 నుండి 32 35 నుండి 39 41 42 43 45 46 47 49 50 51 53 55 నుండి 60 63 నుండి 74 76 77 79 82 83 84 86 87 88 89 90 92 93 94 562 63 64 65 65..ఎ 66 66..ఎ 67 68 70 71 72 74 75 76 77 78 80 82 83 84 86 87 88 89 90..ఎ 94 97 98 99 600 06 07 08 09 10 11 13 14 15 16 17 19 20 21 23 24 26 27 28 29 32 33 33ఎ

పార్టు 2

ప్రథమ శేణి. లేదు.

ద్వితీయ శ్రేణి : 1183 88 91 92 93 94 95 97 201 01 02 04 05 08 09 11 12 13 17 18 25 27 29 33 34 35 39 40 43 44 47 48 50 51 52 53 55 56 57 61 62 66 310 402 03 06 08 11 12 14 16 18 21 23 33 34 35 39 41 42 48 49 52 56 58 59 60 64 65 66 67 68 69 71 72 77 83 84 85 87 89 92 93 94 95 99 501 02 634 35 36 38 39 40 43 44 45 46 47 48 49 50 52 56 57 69 61 62 63 65 67 69 71 72 74 75 77 78 80 83 87 88 90 93 95 96 97 ఎ 99 701 03 05 07 08 12 15 17 18.

హారెన్సిక్. మెడిసన్ : 1187 89 90 98 98 99 203 05 16 19 21 23 24 28 36 45 49 54 59 63 67 386 88 90 92 95 96 97 98 400 01 04 05 09 13 15 20 21 నుండి 30 36 37 43 44 45 46 47 50 51 53 54 55 57 61 62 73 74 75 76 78 80 86 88 89 96 97 500 03 04 05 08 07 632 33 ఎ 37 51 53 55 58 64 68 82 84 85 91 94 97 706 11 14 19 20

పాథాలజీ : 1210 37 38 42 69 70 71 72 73 74 76 నుండి 85 87 89 91 94 95 96 97 99 300 01 నుండి 04 479 503 10 16 18 20 నుండి 29 33 34 35 36 37 39 40 41 42 43 44 46 47 48 49 50 51 53 54 55 58 59 60 650 66 76 79 83 92 704 16 21 22 23 24 25 26 27 28 30 31 32 33 34 35 36 37 39 41 42 44

ఈ దిగువ నెంబర్ల అభ్యర్థులు పరీక్షాఫలితము తరువాత ప్రకటింపబడుతాయి.

1160..ఎ 63..ఎ 1226 58 65 92..ఎ 1378

భారత్ - సోవియట్లమధ్య

పెక్కు విషయాలపై ఏకాభిప్రాయం

గ్రోమికోతో కౌల్ చర్చలు

మాస్కో, మే 29

భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి ఎన్. కౌల్ సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రి గ్రోమికోతో చర్చల సందర్భంగా ఇండో చైనాతో సహా పెక్కు విషయాలపై ఏకీభావం, అభిప్రాయ సారూప్యతలు ప్రకటితమైనాయి.

ఈచర్చలు విన్నదారావు గంటంబాపునేపు జరిగాయి. ప్రధానంగా ఇండో. చైనాపై వారు చర్చించారని తెలియవచ్చింది.

చర్చలలో పెక్కు ముఖ్య విషయాలపై అభిప్రాయ సారూప్యత ఇతర విషయాలపై ఏకాభిప్రాయ ప్రకటన జరిగిందని సమావేశానంతరం ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

భారత అధికార ప్రతినిధివర్గం, సోవియట్ విదేశ సంబంధాల సంస్థల అధినేతలు వినాపోవ్‌నుకూడా కలుసుకొని చర్చించింది.

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తి వినియోగానికి అధికారక పరీక్షణ పై టాన్యాంట్‌తో కూడా భారత ప్రతినిధివర్గం పెక్కు చర్చలు జరిపింది

తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి భేటీ

ఆ సమయంలో సోవియట్ పర్యటనలో ఉన్న తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి కిస్సెంజర్‌కు టెల్లీ, భారత విదేశాంగశాఖ కార్యదర్శిని మొక్కు కలుసుకున్నారు. భారత తూర్పు జర్మనీ సంబంధాలను గూర్చి వారు తమ చర్చలలో సమీక్షించారు

ఇలా ఉండగా, భారత విదేశాంగశాఖ అధికారులు సోవియట్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. భారత్ ఇరుగు పొరుగు దేశాలతో సంబంధాలతోపాటు, అన్ని అంశాలను గూర్చి విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలియవచ్చింది సంప్రదింపులు సన్నటితో ముగుస్తాయని ముందు అనుకున్నారు గాని నేటికి కూడా పొడిగించారు.

సోయుజ్ ప్రయోగం

మాస్కో, మే 28

8 రోజుల క్రితం, అంతరిక్షంలోకి ప్రయోగించిన 'కాస్మాస్ కక్ష్య ఉపగ్రహాన్ని సోవియట్ యూనియన్ విజయవంతంగా నేడు భూమిపైకి దించింది

సోయుజ్ సమూహాన్ని చేర్చిన ఈ ఉపగ్రహం సోవియట్ భూభాగంలో దిగి దని పట్టిన జర్మనీ అంతరిక్ష పరిశోధకులు అంటున్నారు.

కాంబోడియా గ్రామ సీమల విముక్తి

సిహనౌక్ వివరణ

కైరో, మే 28

కాంబోడియా రాజధాని నాంఫెన్‌ను విముక్తి చేయటానికి ముందు, గ్రామసీమలను పూర్తిగా తమ కంట్రోలు క్రిందకు తెచ్చుకోవటానికి, కాంబోడియా జాతీయ విముక్తి సైన్యం ప్రయత్నిస్తుందని ఈజిప్టు వారపత్రికకు యిచ్చిన ఇంటర్వ్యూలో కాంబోడియా ప్రవాస ప్రభుత్వ అధినేత ప్రిన్స్ నరోడమ్ సిహనౌక్ స్పష్టం చేశారు.

అమెరికా, సైగాన్ బలాలకోడ్పాటుగనుక నాంఫెన్ సైనిక ప్రభుత్వానికి లేకపోతే నాంఫెన్ నగరాన్ని స్వాధీనం చేసుకోవటం క్షణాంతరమున జరిగి పోగలదని సిహనౌక్ అన్నారు.

అమెరికా విమాన బలగాల శౌర్యాన్ని తక్కువగా అంచనా వేయటం లేదని అన్నారు.

1800 శత్రుసైనికుల వధ

మే 15 వ తేదీకి ఆరంభమయిన వారం రోజులలో 700 మంది అమెరికన్లతోసహా 1800 శత్రు సైనికులను కాంబోడియా విముక్తి దళాలు తంపినట్లు ఉత్తరవియత్నాం వార్తాసంస్థ తెలిపింది

150 సైనిక శకటాలు. (100 ట్రాకులతోసహా) 17 విమానాలను గెరిల్లాలు ధ్వంసం చేశారు.

కాంబోడియాలో సైనిక చర్యలు ప్రారంభం అయిన తర్వాత 210 మంది అమెరికన్లు మృతిచెందారని, 833 మంది గాయపడ్డారని సైగాన్‌లోని అమెరికా సైనిక కార్యాలయం ప్రకటించింది, దక్షిణ వియత్నాం సైనికులు ఎంతమంది మరణించిందీ తెలియలేదు.

అమెరికాపై విమర్శ

కాంబోడియాను విరవడికంగా ఆక్రమించుకు కూర్చోటానికి వాషింగ్టన్ పాలకులు యత్నిస్తున్నారని, ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం విప్లవ ప్రభుత్వాలు నేడు విమర్శించాయి.

కాంబోడియా, వియత్నాంలో తక్షణమే కూర్చోవాలనే నిక్సన్ అభిప్రాయమని విన్నారు.

నాంఫెన్‌కు థాయిలాండ్ సైన్యాలు

బాంకాక్, మే 28

నాంఫెన్ రక్షణకోసం కాంబోడియా సైనిక ప్రభుత్వానికి సాయంగా ఒక డివిజన్ సైన్యాన్ని పంపే విషయమై థాయిలాండ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, థాయిలాండ్ డిప్యూటీ ప్రధాని నేడిక్కడ చెప్పారు.

సైనిక సహాయం కోసం లాన్‌నాల్ థాయిలాండ్ ప్రభుత్వాన్ని అభ్యర్థించారని ఈయన తెలిపారు

థాయిలాండ్‌కి కమ్యూనిస్టు గెరిల్లాల ప్రమాదం పున్న దృష్ట్యా, కాంబోడియా విజ్ఞప్తిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుందని అన్నారు. విమాన దళాలను సాయంగా పంపాలన్న అభ్యర్థనను అక్కడికక్కడే థాయిలాండ్ డిప్యూటీ ప్రధాని తిరస్కరించారు.

సైనికులను కావలసిన సాదర రక్షణ, దోపుడికలు యివ్వటానికి థాయిలాండ్ అంగీకరించింది అయితే, మందుగుండు బహుశా సమకూర్చి చేయలేమని థాయిలాండ్ మంత్రి అన్నారు.

దక్షిణకొరియా నుంచి అమెరికా సైన్యాల ఉపసంహరణ?

దక్షిణ కొరియాలోని 64 వేల మంది అమెరికా సైనికులలో అక్కడి నుంచి కొంత మంది ఉపసంహరించే విషయాన్ని అమెరికా సైనిక శాఖ పరిశీలిస్తున్నదని వాషింగ్టన్ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు

త్రిచూర్‌లో భారీ వర్షాలు

పిడుగుపాటువలన ముగ్గురు మృతి

కొచ్చిన్, మే 28

ఈశాన్య ఋతుపవనాలవల్ల కేరళలో వర్షం విపరీతంగా కురుస్తుంది

ఇందువల్ల రవాణా, కమ్యూనికేషన్లు, విద్యుచ్ఛక్తికి అంతరాయం కలిగి, సహజ క్రమంలో, అవీసుల్లో పని నిలిచిపోతుంది.

నేడు త్రిచూర్ దగ్గరలో పిడుగుపాటు వలన ముగ్గురు మరణించారని తెలుస్తుంది.

ఈ పట్టణ త్రిచూర్‌కు 10 మైళ్ళ దూరాన ఒక చెక్‌పోస్ట్ ప్యాక్టరీలో సంభవించింది. మరణించిన వారిలో ఇద్దరు స్త్రీ కార్మికులు ఒక పురుషుడు ఉన్నారు. సుమారు 40 మంది గాయపడ్డారు ఈ దుర్ఘటన సంభవించిన వెంటనే అక్కడున్న వారికి 'ప్రళయోగ్రమైన ఉరుము శబ్దం వినిపించింది. క్షణంలో ఫ్యాక్టరీ నాశనమయింది' అని అన్నారు.

మూడవ రోజూకూడా సముద్రపు పోటు కొనసాగింది. అనేకమంది జాలర్లు నిర్వాసితులయ్యారు ఎందరో కొబ్బరిచెట్లు వ్రేళ్ళతో సహా పెల్లగింపబడ్డాయి.

రారిపర్యాలు, త్రిచూర్ పట్టణంలోకి నీళ్ళు చేరి నీటితో నింపేశాయి. అనేక చెట్లు కూలిపోయాయి

సముద్రం కల్లోలిత మయిందనీ కొచ్చిన్ సరిహద్దు ప్రాంతాల్లో మరో 24 గంటలవరకు యిలాగే వుంటుందని వాతావరణాధికార్లు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ పాఠశాలలు

భోపాల్, మే 29

మధ్యప్రదేశ్‌లో గ్రామీణ ప్రాంతాలలో హ్యూయర్ సెకండరీ పాఠశాలల్లో మూడు పాఠశాలలను వ్యవసాయ పాఠశాలలుగా మార్చివేస్తాం ఇవి ఈ రాబోయే విద్యా సంవత్సరం నుండే అమలు జరుగుతుంది.

ఈ విషయాన్ని మధ్యప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ జె. ఎన్. అవాస్తి నేడు తెలిపారు. విద్యానంతరం విద్యార్థులు స్వయం జీవనం సాగించేందుకు వీలుగా గ్రామీణ ప్రాంతాలలో సాంకేతిక విద్యా సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాని ఆయన చెప్పారు.

పాఠశాలలను వ్యవసాయ పాఠశాలలుగా మార్చడంవల్ల, వ్యవసాయాభివృద్ధికే గాక ఉత్పత్తి పెంపుదలకు కూడా తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

పారిస్‌లో ఘర్షణలు

పారిస్, మే 28

మావోయిస్టు అనుకూల వార్తా పత్రికల సంపాదకులకు పారిస్ కోర్టులో ఈ రోజు జైలు శిక్షలు విధించటంతో, లాటిన్ క్వార్టర్స్‌లో 300 మంది అతివాద విద్యార్థి యువకులకు, పోలీసులకు మధ్య ఘర్షణలు చెలరేగాయి.

పాక్ సమాచారశాఖ అధికారి తొలగింపు

రావల్పిండి, మే 29

పాక్ సమాచారశాఖ ఉన్నతాధికారులలో ఒకరైన శ్రీ ఎ. గుహర్‌ను ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నేడు తొలగించాడు.

అయూబ్ పాలనలో ఈయన ప్రముఖ పాత్ర వహించారు. అయూబ్ విధానాలలో చాలా భాగం ఈయన రూపొందించినవేనని వదంతిపుంది.

యాహ్యాఖాన్ అధికారంలోకి వచ్చింది మొదలు చాలా కొంత అధికారులను మార్చి వేశారు

గుహర్‌ను క్రింది ఉద్యోగానికి పంపటంతోపాటు, ఆ పి టి వి, అవకతవకలను పార్లమెంటుకు సమర్పించుటకు సన్నద్ధులవుతున్నారు.

ఉపాధ్యాయుల ఉద్యోగవిరమణ వయస్సు 360 మందికి సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వు

ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు 55 సంవత్సరములకు తగ్గించే ప్రభుత్వ ఉత్తర్వును సవాలుచేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) పక్షాన 2 వ బ్యాచి 360 మంది సుప్రీంకోర్టులో రిట్ దాఖలుచేశారు, రిట్ నెం. 244/70. స్టే పిటిషన్ నెం. 2695/70, ది 26-5-70 గల ఉత్తర్వులో స్టే మంజూరైంది.

మూడవ బ్యాచి రిట్ జూన్‌నెల 25 నాటికి వేయాలని నిర్ణయించాము. ఇప్పటికే రిలీవుఅయిన ఎలిమెంటరీ, సెకండరీ ఉపాధ్యాయులు, ఉద్యోగంలో కంటిన్యూ అవుతున్న వారు తమ సర్వీసు వివరాలను, కోర్టు ఖర్చులను జూన్ 15 లోగా శ్రీ వి. వి. రామయ్య, ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిస్టర్డు) 28-6-6 అరండల్‌పేట, విజయవాడ-2. చిరునామాకు అందజేయవలసిందిగా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

లక్షలాది జనులు ఎన్నుకొన్నది - ఎక్కువ ప్రకాశమునకును - శబ్దతరంగమునకును ఎక్కువ మన్నిక గలవి

ఎవర్ బ్రైట్ - డ్రై బ్యాటరీలు

ప్రకటన



మద్రాసు-17 త్యాగరాయనగరు మెసర్సు రమేష్ ఎంటర్‌ప్రైసస్ వారు మెసర్సు సౌందర్య ఏజెన్సీస్ జెనరల్ మర్చెంట్సు 11/80, దర్గా బజారు ప్రొద్దుటూరు వారిని మా ఏరియా డిస్ట్రిబ్యూటర్లుగా కడప, కర్నూలు, అనంతపూరు జిల్లాలకి నియమించినామని ప్రకటించుటకు సంతసించు చున్నాము

పై జిల్లాలలో స్టాకిస్టులకు - డీలర్ షిప్‌లకు మా డిస్ట్రిబ్యూటర్లు అయిన M/S సౌందర్య ఏజెన్సీస్ వారితో సంప్రతించండి.

Manufacturers : EVERBRITE INDUSTRIES : PONDICHERRY

గుర్తుంచుకోండి. మంచి వస్తువులు, ధర ఎక్కువ.

సోల్ రిప్రజెంటేటివ్సు, ఆనంద్ ఏజెన్సీస్,
నం. 1/29 ఎట్బాపేవరం, గుంటూరు-1

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, నూజివీడు తాలూకా, గొల్లపల్లి గ్రామ పంచాయతీకి దిగువ వస్తువులు చేయబడుటకు టెండర్లు కోరబడుచున్నవి, సీల్డు టెండర్లు దిగువ పంతకం చేసిన వారికి ది. 6-6-1970 నాడు గం 4 30 వరకు అందజేయబడవలయును మరియు అదే రోజు నగల గం. 5.00 కు టెండర్లు దిగువ పంతకం చేసిన వారిచేత గ్రామ పంచాయతీ ఆఫీసులో తెరవబడును.

వస్తువు వివరం.	డిపాజిటు మొత్తం.
1. సీలింగు ఫాను	రు. 15-00
2. గోదగడియారము	10-00
3. కొయ్య బీరువాలు రెండు	20-00
4 కొయ్య కుర్చీ మరియు డ్రాయరు	10-00

షరా :- టెండరు డిపాజిటు ముందుగా చెల్లించ బడవలయును టెండరులో పూర్తి వివరములు యివ్వబడవలయును. పకౌలంలో వస్తువులు సప్లయి చేయబడవలయును, పంచాయతీలో సొమ్ము విలువకట్టి చెల్లింపు చేయబడును

(సం.) సి యల్. యన్ ప్రసాద్,
స్పెషల్ ఆఫీసరు, గొల్లపల్లి పంచాయతీ మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
గ్రామ పంచాయతీలు, గొల్లపల్లి గ్రూపు 25-5-70

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
సామిల్లు డివిజన్ రాజమండ్రి

సామిల్లు డివిజన్ కలవ పేంట్ నోటీసు

విడిచినవి నను సరించి రాజమండ్రి (రూరలు) దవళేశ్వరం కలవ డిపోలో పిల్యాయంచబడిన సుమారు 900 ఘ॥ మీ॥ మామిడి కలవ లాట్ల వారీగాను మరియు సామిల్లులో యుంచబడిన 1,000 ఘ॥ మీ॥ మామిడి పైజాలు, ఉదయం 8 30 గంటలకు యీ దిగువ ఉపకారిండబడిన లేదీలలో అవు రమైనచో మునటి రోజులలో జిల్లా ఫారెస్టు ఆఫీసు, సామిల్లు డివిజన్, రాజమండ్రి వారికే గాని వారి అనుమతి పొందిన మరొకరికేగాని పేంట్ వేయబడును.

2. పేంటులో పాడవలసిన వారు పాటకు పూర్వం రు. 300/- దరావతు కట్టవలెను ఒకలాటుకు హెచ్చు పాటదారు అయినచో మరియొక లాటు పాడవలసిన, లాటుకు రు. 300/- దరావతు కట్టవలెను. హెచ్చు పాటదారు ఆపేటంలోపాట ముగింపు అయిన వెంటనే దరావతుగాక పాట మొత్తంలో 1/10వ వంతు సొమ్ము చెల్లించవలెను పాట సొమ్ము దరావతుకు మించనిచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాపసు చేయబడును. మొత్తము పాట సొమ్ముపై నెట్టుపూర్తు వెటనే కట్టవలెను ఇతర వివరములకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, రాజమండ్రి, సామిల్లు డివిజన్ లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలవడిపో రాజమండ్రిలో గాని తెలుసుకొన్న వచ్చును

(1) గవర్నమెంటు టింబర్ డిపో. రాజమండ్రి 17.6.70

(2) గవర్నమెంట్ సామిల్లు రాజమండ్రి 1.6.70, 8.6.70 మరియు 15.6.70

(సం.) ఎమ్ ఎన్. మొహియుద్దీన్
జిల్లా అటవీ అధికారి
సామిల్లు డివిజన్. రాజమండ్రి

భారత భాషలమధ్య అనుసంధానం

అవసరమని కేంద్ర విద్యామంత్రి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మే 28

భారతీయ భాషలలో ఒకదానికి ఒకదానికి మధ్య అనుసంధానం కల్గించేందుకు ఒక యత్నాంగాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి. రావు నేడు విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ సాహిత్యపరిషత్ ఆయన ప్రారంభోత్సవం గావిస్తూ, ఏ భాషకైనా ప్రధాన ఆశయం విజ్ఞానం అవధులు పెంచి విస్తరించడమే. ఈ ఆశయాన్ని దెబ్బతీసేందుకు రాజకీయాలను తేకూడదు అని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలో విద్యాబోధన చేయటం మంచిదేనని ఆయన అన్నారు.

పంజాబీ భాష ఇతర భాషా పదాలను స్వీకరించటానికి సుముఖతను వ్యక్తపర్చటం హర్షణీయమని ఆయన అన్నారు. ఇది జీవ భాష లక్షణం అని పేర్కొన్నారు

పాటియాలాలోని పంజాబీ విశ్వవిద్యాలయం, పంజాబ్ ప్రభుత్వ భాషాశాఖలు ప్రదర్శించిన పుస్తకాల ప్రదర్శనను కూడా ఆయన ప్రారంభించారు.

పంజాబ్ ప్రభుత్వ భాషాశాఖ డైరెక్టర్ శ్రీ లాల్‌సింగ్ మంత్రికి స్వాగతంచెప్తూ పంజాబీ భాషాశాఖ ఇప్పటికి 45 పదకోశాలను 31 ప్రాచీన గ్రంథాల పునర్ముద్రణను, 23 వాల్యూమ్‌ల జానపద సాహిత్యం బాల సాహిత్య గ్రంథాలను, భారతీయ భాషల సాహితీ చరిత్రపై 9 గ్రంథాలను ప్రచురించిందని తెలిపారు.

న్యూయార్క్‌లో సహార్తో

న్యూఢిల్లీ, మే 28

ఆగే యాసియా సమస్యలపై అమెరికా అధ్యక్షుడితో చర్చలు జరిపేందుకు ఇండోనేషియా అధ్యక్షుడు సుహార్తో నేడు న్యూయార్క్ చేరుకున్నారు

బి రా న. కార్యదర్శి ఇథాల్‌ను అమెరికా ఆసియా దేశాల ప్రతినిధులు సుహార్తో కలుసుకుంటారు.

తమిళ సింహళ ప్రజల సామరస్యం

శ్రీ కరుణానిధి ఆశాభావం

మద్రాసు, మే 28

సింహళంలో ఏర్పడబోయే నూతన ప్రభుత్వం, ఆ దేశంలోని తమిళ భాషా ప్రజలకు, సింహళ ప్రజలకు మధ్య సామరస్యాన్ని పెంచగలదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ఆశాభావం వ్యక్తం చేశారు.

సింహళం ఎన్నికలవలితాలపై వ్యాఖ్యానం చేయనని ఆయన అన్నారు. అక్కడి తమిళ సింహళ ప్రజల కోర్కెలకు కొత్త ప్రభుత్వం విస్పష్టంగా రక్షణ ఇస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు తమిళులు సింహళవారులు అన్నదమ్ముల్లా మెలగాలని తన ప్రగాఢవాంఛ అని అన్నారు

ఈ భావాన్ని పెంపొందించవలసిందిగా కొనసాగుతున్న ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తానని శ్రీ కరుణానిధి తెలిపారు.

ఉచిత నిర్బంధ విద్యాశిక్షణ

అస్సాం ప్రభుత్వ నిర్ణయం

షిల్లాంగ్, మే 28

4వ ప్రణాళిక కాలంలో 14 ఏళ్ళ వయస్సులోపు బడి పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య ఎర్పాటును అస్సాం ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్రప్రభుత్వ విద్యామంత్రి శ్రీ జె. పి. హజరికా ఈ విషయం వెల్లడించారు విద్యావిస్తరణ ప్రభుత్వం ఎక్కువగా కేంద్రీకరించడంవల్ల రాష్ట్రంలో విద్యా ప్రమాణం పడిపోయిందని ఆయన అన్నారు

త్రిపుర ఎన్నికలు

న్యూఢిల్లీ, మే 28

త్రిపుర శాసనసభ ఎన్నికలు ఆగస్టు 3 వ తేదీ నాడు జరుగుతాయని ఎన్నికల సంఘం ప్రకటించింది.

పాక్ ఆయుధ సరఫరా

కరాచీ, మే 28

పాకిస్థాన్ సాయుధ దళాలకు ఆయుధ సరఫరా చేయటానికి ఒప్పందాలు కుదుర్చుకోవటానికి ఇటలీ, స్పెయిన్ దేశాలకు పాక్ ప్రతినిధి బృందం వెళ్ళింది.

టెండరు నోటీసు

కాకినాడ డివిజను రంపచోడవరం ఫారెస్టు రేంజిలో యీ దిగువ సుదహరించిన ఫారెస్టు కూపులనుండి రాజమండ్రి గవర్నమెంటు సామిల్లుకు కలవ రవాణా చేయుటకు ఆయా కూపులకు ఎక్కువగా సుదహరించబడిన వరుసలు చేయుటకుగాను, వీలువేయబడిన టెండర్లు కాకినాడ జిల్లాఫారెస్టు ఆఫీసుకు 10.6.70 తేదీ మధ్యాహ్నం 1.00 గంటకు చేరవలయును.

షెడ్యూలు

కూపు వివరము	ట్రాన్సుపోర్టు చేయవలసిన టిందకు	ట్రాన్సుపోర్టు చేయుటకు అనుమతించబడినకాల పరిమితి	వడాపరి దూరము	చేయవలసిన పని
రంపచోడవరం ఫారెస్టు రేంజి				
1. కడమూరు 100 కూపు నెం. II ఎకరములు	15,000 Cft	అగ్రిమెంటు వ్రాసిన తేదీ నుండి 31-12-1970	64 మైళ్ళు	పెల్లింగ్. కన్వర్షను డీబార్కింగ్, బ్రాండింగు డిజిటా నంబరింగును కొట్టబడియున్న కలవ రవాణా చేయుటకు మాత్రమే అనగా డ్రేగింగు, రీడింగు జరిగిద్వారా ట్రాన్సుపోర్టు అనేలీడింగు.
2. కొండాడ కూపు నెం II 100 ఎకరములు	5,400 ..	..	..	..
3. కామూరు Tcwc II 100 ఎకరములు	6 000 ..	..	..	..
4 బురదమామిడి కూపు నెం. II-100 ఎకరములు.	11 000 ..	..	..	..
5. అమూరు కూపు నెం II 100 ఎకరములు.	7,000 ..	..	..	..
6. ముంజామామిడి వలస కూపు నెం. II 50 ఎకరములు	7 000 ..	..	..	..

షరా :- 1. పై సుదహరించిన కలవ పరిమాణము అంతరాన్ని వేసినవి మాత్రమే.

2. పై సుదహరించిన కలవకు మించి కూపులు కలవ వున్నయెడల సదరు ఎక్కువ వున్న కలవను ఆ కూపుకు యిచ్చిన కాలపరిమితిలోగా రవాణా చేయవలయును.

3. పై సుదహరించిన కలవకు తక్కువ కలవ కూపులోపున్న యెడల డిపాడుమోటు ఎట్టి భాధ్యత వహించదు.

పనరములు మరియు టెండరు ఫారములు కాకినాడ జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయమునుండి ప్రతిపక్క కూపుకు ఒక రూపాయి వలెనా రసీదు (ఫారెస్టు రెవిన్యూ-కాకినాడ వారిచ్చు డిపాజిటు) రాబడి వచ్చి వ్యక్తిగతముగానాని వ్రాత మూలకముగానాని పొందవచ్చును టెండరు ఫారములు ది 7-6 70 తేదీ తర్వాత అమ్మబడవు.

(సం.) ఎ. వి. ఆర్. జి. కృష్ణమూర్తి
జిల్లాఅటవీశాఖాధికారి.
కాకినాడ, 18 5.70